తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
13-10-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 245
PUBLISHED FROM HYDERABAD
పేజీలు- 8 వెల:రూ.4 /–



## తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండుగ
## బతుకమ్మ

పూలను ఓ ఆకారంగా పేర్చి దేవుడిగా పూజించడం అనేది ప్రపంచంలో ఎక్కడ కనిపించదు. ఒక్క తెలంగాణలో మాత్రం బతుకమ్మ పేరుతో పూలను పూజించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది. తెలంగాణలోని ప్రతీ ఆడపడుచు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే బతుకమ్మ పండుగ రానే వచ్చింది. యువతులు, ముత్తైదువులు ఆడుతూ పాడుతూ చూపరులను అలరించే అరుదైన వేడుక ఈ బతుకమ్మ పండగ. మహాలయ అమవాస్యతో ప్రారంభమై 9 రోజుల పాటు వైభవంగా సాగే ఈ పండగ శనివారం ప్రారంభంకానుంది.

# సుడిగుండంలో రేవంత్!



## ఆర్టీసీ ఎన్నికల్లో ఘోర పరాభవం

### కుదేలవుతున్న విద్యుత్ వ్యవస్థ
### టెండర్లపై సొంత పార్టీ ఎమ్మెల్యే బాంబు

- నలువైపులా చుట్టుముడుతున్న సంక్షోభం
- అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా పెల్లుబుకుతున్న వ్యతిరేకత
- వ్యవసాయానికి 7 గంటల కరెంటే..
- ఎండిపోతున్న వేలాది ఎకరాల పంటలు
- ముందస్తు ప్రణాళిక లేక తీవ్ర సంక్షోభంలోకి విద్యుత్ సరఫరా
- గ్రీన్ ఫీల్డ్ టెండర్లపై రూ.650 కోట్ల అక్రమాలంటూ రాజగోపాల్ రెడ్డి ధ్వజం
- కొడంగల్ ఎక్స్‌ప్రెస్ వేలో ఆంధ్ర కాంట్రాక్టర్లకే పెద్దపీట వేశారని ఆరోపణ
- మంత్రుల శాఖల్లో సీఎంఓ పెత్తనంపై ఢిల్లీ అధిష్ఠానానికి ఫిర్యాదులు
- సొంత పార్టీ నేతల అసంతృప్తితో రాజకీయ అస్థిరత ముప్పు?

**తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**
తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటా బయటా తీవ్ర వ్యతిరేక పవనాలను ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలు అమలుకాకపోగా, గతంలో అమలైన పథకాలు సైతం అటకెక్కడంతో ప్రజల్లో అసంతృప్తి కట్టలు తెంచుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంలో విలీనం చేయాల్సిన ఆర్టీసీని పక్కనపెట్టి, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా పట్టుబట్టి నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో అధికార పార్టీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. అధికార కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మంత్రులు, సీనియర్ నేతలు సర్వశక్తులూ ఒడ్డినా కార్మిక లోకం ప్రభుత్వ విధానాలను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్న రేవంత్ సర్కారు ప్రకటనలను నమ్మబోమని కార్మికులు బ్యాలెట్ ద్వారా తేల్చిచెప్పడం ప్రభుత్వానికి అతిపెద్ద నైతిక పరాభవంగా మారింది.

**గాడి తప్పుతున్న విద్యుత్ రంగం..**
రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మునుపెన్నడూ లేనంతగా తీవ్ర సంక్షోభం దిశగా పయనిస్తోంది. వర్షాభావ పరిస్థితులతో హైడల్ విద్యుత్ ఉత్పత్తి పడిపోవడం, బొగ్గు కొరతతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గడాన్ని రెండు నెలల ముందే గుర్తించి కొనుగోళ్లకు ప్రణాళికలు రూపొందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సంక్షోభం ముంచుకొచ్చిన వేళ బయటి మార్కెట్లో మిగతా 2వ పేజీలో..

## సుప్రీంకోర్టు వైపు ప్రతిపక్షాల మహా ప్రదర్శన

- రాహుల్, ప్రియాంక నేతృత్వంలో భారీ ర్యాలీని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- అంచనాలకు మించి పాల్గొన్న నిరసనకారులు
- ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు
- 11 మంది ఇండియా కూటమి నేతల సంతకాలు
- జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, ఎస్ఐ ఐఆర్ నిలిపివేతకు డిమాండ్
- రాహుల్ వెంట విద్యార్థి నాయకురాలు నేహా బోరా
- భగవాన్ దాస్ రోడ్డులో పోలీసు బారికేడ్లు
- జంతర్ మంతర్ లో నిరసనలకు అనుమతులు రద్దు

4



## అంతర్జాతీయ శాసనసభల మధ్య సహకారం అవశ్యం




3

## తెలంగాణలో రైతు డిస్కమ్ ఏర్పాటు!

- జీవో నంబర్ 17 జారీ చేసిన ఇంధన శాఖ
- రాష్ట్రంలో మూడవ విద్యుత్ పంపిణీ సంస్థగా టీజీఆర్‌పీడీసీఎల్ ఆవిర్భావం
- ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీలపై స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- = కార్యకలాపాల ప్రారంభంపై ఇంకా వెలువడని క్లారిటీ

2

TELANGANA RYTHU POWER DISTRIBUTION COMPANY LIMITED
TGRPDCL

**తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరాను మరింత సమర్థవంతంగా నిర్వహించే లక్ష్యంతో ప్రభుత్వం మరో కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ సోమవారం జీవో నంబర్ 17 ను జారీ చేశారు. మిగతా 2వ పేజీలో..



## పోలీసింగ్ కూడా మారాలి

- ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే: డీజీపీ సీవీ ఆనంద్
- 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్
- శిక్షణ పొందుతూనే యూపీఎస్సీకి ఎంపికైన ఇద్దరు అధికారులు

3

## రూ.20 లక్షల లంచం తీసుకుంటూ సర్వేయర్ అరెస్ట్

- తొలుత రూ.30 లక్షలు డిమాండ్.. బేరసారాలతో రూ.20 లక్షలకు ఒప్పందం
- తహసీల్దార్ ఆదేశాలతోనే లంచం తీసుకున్నట్లు ఏసీబీ గుర్తింపు



3

## ఫారం-6పై తీర్పు ఇవ్వలేదు.. ఈసీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- కోర్టు తీర్పును తప్పుగా ప్రస్తావించడంపై సీజేఐ అసహనం
- దరఖాస్తులో మార్పులు ఎవరు చేశారో రికార్డులు పరిశీలిస్తామని వెల్లడి
- సెప్టెంబర్ 26న ఈసీ విడుదల చేసిన ప్రకటనపై మరోసారి స్పష్టత

4





## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

- భక్తిశ్రద్ధలతో పాటలు పాడిన మహిళలు
- పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా

2

## జంతర్ మంతర్‌లో ధర్నాలు, నిరసనలపై నిషేధం

- ట్రాఫిక్ ఇబ్బందులు, భద్రతా కారణాలతో ఢిల్లీ పోలీసుల నిర్ణయం
- ల్యూటియన్స్ ఢిల్లీలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వెల్లడి
- నిరసనలకు ప్రత్యామ్నాయంగా మూడు వేదికల కేటాయింపు

4



## ఎన్‌హెచ్65 విస్తరణను వేగవంతం చేయాలి

- ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌ను కోరిన మంత్రి కోమటిరెడ్డి
- 2027 జనవరి నాటికి పనులు ప్రారంభిస్తామని చైర్మన్ హామీ

3



## కరువు వేళ ఢిల్లీ టూర్లెందుకు?

- కేబినెట్ రద్దు చేసి వెళ్లడం బాధ్యతారాహిత్యం
- ఓట్ల గల్లంతుపై మంత్రి పొన్నంకు బహిరంగ సవాల్
- సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ చీఫ్ రామచందర్ రావు ఫైర్
- ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవపై బీజేపీ అభినందన తీర్మానం

2

## రాజ్యాంగ వ్యవస్థలపై 'ఇండి' కూటమి ముప్పేట దాడి

2

- బోగస్ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్, ఆప్ ద్వంద్వ నీతి బట్టబయలు
- గతంలో వారి డిమాండ్ మేరకే ఓటర్ల జాబితా ప్రక్షాళన
- తెలంగాణ రైతుల సమస్యలు వదిలేసి ఢిల్లీలో ధర్నాల డ్రామాలు: డాక్టర్ లక్ష్మణ్ ధ్వజం

# కేసీఆర్ బాటలోనే మోదీ..



- ధర్నా చౌక్ ఎత్తేసిన కేసీఆర్ కు పట్టిన గతే మోదీకి పడుతుంది
- ప్రజల గొంతు నొక్కిన పాలకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- మంత్రి పొంగులేటి

హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):

తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన అదే విధానాన్ని ఇప్పుడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేసేందుకు చారిత్రకంగా ఉపయోగించుకున్న జంతర్ మంతర్ వంటి నిరసన వేదికలపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిరసన వేదికను తొలగిస్తే.. మోదీ ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలకు ఆంక్షలు విధిస్తోందని, ఇద్దరి ఆలోచనా విధానం ఒక్కటేనని మంత్రి మండిపడ్డారు. ప్రజల సమస్యలను వినకుండా, ప్రతిపక్షాల గొంతును వినిపించకుండా, నిరసనలకు వేదిక లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజల గొంతును అణచివేయాలని చూసిన కేసీఆర్ కు ఎలాంటి రాజకీయ పరిణామం ఎదురైందో అదే పరిస్థితి భవిష్యత్తులో నరేంద్ర మోదీకి కూడా ఎదురవుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రజల గొంతును అణచివేసే ప్రతి పాలకుడికి చివరకు ప్రజల తీర్పే సమాధానం అని మంత్రి హెచ్చరించారు.

# రాజ్యాంగ వ్యవస్థలపై 'ఇండి' కూటమి ముప్పేట దాడి



- బోగస్ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్, ఆప్ ద్వంద్వ నీతి బట్టబయలు
- గతంలో వారి డిమాండ్ మేరకే ఓటర్ల జాబితా ప్రక్షాళన
- తెలంగాణ రైతుల సమస్యలు వదిలేసి ఢిల్లీలో ధర్నాల డ్రామాలు-
- డాక్టర్ లక్ష్మణ్ ధ్వజం

హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):

ఎన్నికల్లో ప్రజా మద్దతు పొందలేక రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం, న్యాయ వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ, 'ఇండి' కూటమి తెరలేపిందని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. గతంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కేరళ తదితర రాష్ట్రాల్లో లక్షలాది బోగస్ వోట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని కాంగ్రెస్, ఆప్ నేతలే ఈసీకి వినతిపత్రాలు ఇచ్చారని లక్ష్మణ్ గుర్తుచేశారు. ఆనాడు దొంగ వోట్లను ఏరివేయాలని డిమాండ్ చేసి ఇప్పుడు చట్టబద్ధంగా సమగ్ర సవరణ ప్రక్రియ చేపడితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందంటూ వీధుల్లోకి రావడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. చనిపోయిన వారి వోట్లను, డబుల్ ఎంట్రీ ఉన్న వోట్లను తొలగిస్తుంటే అడ్డుపడటం వెనుక దొంగ వోట్లతో గెలవాలనే కాంగ్రెస్ దురుద్దేశం ఉందని విమర్శించారు.

**న్యాయ వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు**

వోటర్ల సవరణ ప్రక్రియను సుప్రీంకోర్టు స్వయంగా సమర్థించినప్పటికీ దాదాపు 42 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు కాంగ్రెస్ నిరాధార ఆరోపణలను తప్పుపట్టినప్పటికీ వారి తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ముందే ధర్నాలు చేస్తామని ప్రకటించడం న్యాయ వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేయడమేనని దుయ్యబట్టారు. 1957 బెగుసరాయ్ బూత్ క్యాప్చరింగ్ నుంచి 1975 నాటి ఎమర్జెన్సీ విధింపు, ఆర్టికల్ 356 దుర్వినియోగం, ఎంపీల కొనుగోలు వరకు కాంగ్రెస్‌ది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన నల్ల చరిత్ర అని విమర్శించారు.

**రైతులను గాలికొదిలేసిన రేవంత్ ప్రభుత్వం**

తెలంగాణలో తీవ్ర వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి, సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్ రాక రైతాంగం సంక్షోభంలో ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి అధిష్టానం మెప్పు కోసం ఢిల్లీ ధర్నాల పేరిట నాటకాలు ఆడుతున్నారని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో వోట్ల సవరణ ప్రక్రియ అంతా స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, అన్ని పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సమక్షంలోనే జరిగిందని స్పష్టం చేశారు. ఎలక్షన్ కమిషన్ సవరణ ప్రక్రియపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# కేబీఆర్ పార్కు చుట్టూ ఎలివేటెడ్ కారిడార్

హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. కేబీఆర్ పార్కు చుట్టూ రూ.1,090 కోట్లతో చేపట్టాలనుకున్న హెచ్‌సీటీ ప్రాజెక్టు రద్దు కావడంతో ప్రత్యామ్నాయంగా ఈ కారిడార్‌ను ప్రతిపాదించారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు సుమారు 4.3 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ మార్గంతో బంజారాహిల్స్ నుంచి హైటెక్ సిటీ, మైండ్‌స్పేస్ వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

**భూసేకరణకు ప్రముఖుల సమ్మతి**

కారిడార్ నిర్మాణంతోపాటు ప్రధాన కూడళ్ల విస్తరణకు ప్రైవేట్ స్థలాలను సేకరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పలువురు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. రోడ్డు నంబర్ 45 కూడలి అభివృద్ధి కోసం సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నివాసానికి చెందిన 862.77 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకరించారు. దీంతో ఆయన నివాసాన్ని మరో ప్రాంతానికి మార్చాల్సి ఉంటుంది. ఈ ఇంటితో నందమూరి కుటుంబానికి భావోద్వేగ అనుబంధం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**శబ్దాలయ, ఫిల్మ్‌నగర్ జంక్షన్ల అభివృద్ధి**

శబ్దాలయ స్టూడియో జంక్షన్ అభివృద్ధికి అవసరమైన భూసేకరణకు సంబంధించి కూడా అంగీకారాలు లభించినట్లు సమాచారం. ఫిల్మ్‌నగర్ జంక్షన్ విస్తరణ కోసం భవ్య కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన 341.33 చదరపు గజాల స్థలాన్ని సేకరించాల్సి ఉండగా, సంస్థ యజమాని ఆనంద్‌ప్రసాద్ భూమి ఇచ్చేందుకు సమ్మతించారు.

**టీడీఆర్‌తో పరిహారం**

రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి కోసం ప్రైవేట్ భూములను సేకరించే సందర్భాల్లో నగదు పరిహారానికి బదులుగా ప్రభుత్వం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) సర్టిఫికెట్లు జారీ చేయవచ్చు. వీటి ద్వారా భూమి యజమానులు నిబంధనలకు అనుగుణంగా ఇతర ప్రాంతాల్లో అదనపు నిర్మాణ హక్కులను వినియోగించుకోవచ్చు లేదా వాటిని ఇతరులకు బదిలీ చేయవచ్చు. ఈ విధానం ద్వారా భూసేకరణ ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు ప్రభుత్వంపై తక్షణ ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంది.

# సుడిగుండంలో రేవంత్!

**మొదటిపేజీ తరువాయి**

కొండాముల్నా కరెంట్ దొరకని దయనీయ స్థితి నెలకొంది. దీంతో డిస్కంలు వ్యవసాయానికి సరఫరాను ఏడు గంటలకు కుదించడంతో, మరో పదిహేను రోజుల్లో చేతికి రావాల్సిన వేలాది ఎకరాల పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నాయి. ఆగ్రహించిన అన్నదాతలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుండగా, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేక అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం విద్యుత్ అధికారులపై, ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రీన్ ఫీల్డ్ టెండర్లలో భారీ గోల్‌మాల్..**
**రాజగోపాల్ రెడ్డి ఆరోపణలు**

ఒకవైపు పాలనాపరమైన వైఫల్యాలు వెంటాడుతుంటే, మరోవైపు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు టెండర్లలో ఏకంగా రూ.650 కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలు ప్రభుత్వ పునాదులను కదిలిస్తున్నాయి. బుద్వేల్ ఓఆర్ఆర్ నుంచి సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ వద్ద గల ఎన్‌హెచ్ 167 వరకు రూ.3,296 కోట్లతో నిర్మించే 81 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ హైవే టెండర్లలో తెలంగాణ కాంట్రాక్టు కంపెనీలు రూ.650 కోట్లు తక్కువకు కోట్ చేసినా కావాలనే తిరస్కరించారని ఆయన బాంబు పేల్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్‌సీసీ, జీవీఎస్సార్ వంటి కంపెనీలకు 3.95 శాతం అధిక ధరకు ప్యాకేజీలను కట్టబెట్టారని, కేవలం ఒక అటెస్టేషన్ లేదనే చిన్న సాంకేతిక సాకుతో సుశీ ఇన్ఫ్రాను తప్పించారని ఆరోపిస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించడం ప్రభుత్వానికి శరాఘాతంగా మారింది.

**మంత్రుల శాఖల్లో సీఎంఓ పెత్తనం..**

పాలనలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కొరవడి, మంత్రుల శాఖల వ్యవహారాల్లో సైతం ముఖ్యమంత్రి కార్యాలయం విచ్చలవిడిగా తలదూరుస్తోందన్న అసంతృప్తి క్యాబినెట్ మంత్రుల్లో భగ్గుమంటోంది. తమకు కనీస సమాచారం లేకుండానే కీలక పాలసీ నిర్ణయాలు, బదిలీలు, టెండర్ల ప్రక్రియలు సీఎంఓ అధికారుల కనుసన్నల్లో జరిగిపోతుండటంపై సీనియర్ మంత్రులు రగిలిపోతున్నారు. ఇటీవల ఓ సీనియర్ నేత నేరుగా ఢిల్లీకి వెళ్లి సీఎంఓ పెత్తనంపై ఏఐసీసీ అధిష్టానానికి లిఖితపూర్వక ఫిర్యాదులు చేయడం ప్రభుత్వంలో అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది. రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి రాకుండా అడ్డుకున్న రేవంత్, ఇప్పుడు టెండర్ల వివాదంలో సొంత పార్టీలోనే ఏకాకి అవుతున్నారనే చర్చ ఊపందుకుంది.

**రాజకీయ అస్థిరత తప్పదా?**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2500 వంటి కీలక హామీలు క్షేత్రస్థాయిలో నీరుగారిపోవడంతో సర్కారుపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లింది. పాలనపై పట్టు కోల్పోయి అటు ఉద్యోగులను, ఇటు రైతులను, అటు సొంత పార్టీ ఎమ్మెల్యేలను ఒకేసారి దూరం చేసుకుంటున్న తీరు రేవంత్ రెడ్డిని సమస్యల సుడిగుండంలోకి నెట్టేసింది. స్వపక్షంలోనే రాజుకున్న అసమ్మతి జ్వాలలు, ప్రతిపక్షాల దూకుడు కలిసి రానున్న రోజుల్లో తెలంగాణలో రాజకీయ సుస్థిరతను దెబ్బతీసి తీవ్ర అస్థిరతకు దారితీసే ప్రమాదం కనిపిస్తోంది.

# తెలంగాణలో రైతు డిస్కమ్ ఏర్పాటు!

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికే రాష్ట్రంలో టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ లు కొనసాగుతుండగా.. తాజాగా మూడవ డిస్కమ్‌గా 'టీజీఆర్‌పీడీసీఎల్' (తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పేరుతో రైతు డిస్కమ్ ఏర్పాటయింది. ఈ కొత్త డిస్కమ్‌కు సంబంధించిన ఆస్తులు, అప్పులు మరియు ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన విధివిధానాలపై ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టతనిచ్చింది. ట్రాన్స్‌కో, జెన్కోలతో పాటు ఇప్పటికే ఉన్న రెండు డిస్కమ్‌ల నుంచి అవసరమైన మేరకు ఉద్యోగులను కొత్త రైతు డిస్కమ్‌కు బదిలీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఉచిత విద్యుత్ పథకాల అమలు, వ్యవసాయ కనెక్షన్ల నిర్వహణే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేయనుంది. అయితే, రైతు డిస్కమ్‌కు, మిగతా రెండు డిస్కమ్‌లకు మధ్య విద్యుత్ పంపిణీ విషయంలో తగిన సమన్వయం ఉండేలా ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**కార్యకలాపాల ప్రారంభంపై సస్పెన్స్**

రైతు డిస్కమ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసినప్పటికీ.. ఈ సంస్థ కార్యకలాపాలు ఎప్పటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. సంస్థ ప్రారంభ తేదీని ప్రభుత్వం త్వరలో ప్రత్యేకంగా ఖరారు చేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త డిస్కమ్ ప్రారంభ తేదీ ఖారారైతేనే ఉద్యోగుల కేటాయింపులు, సాధారణ బదిలీల ప్రక్రియ ఊపందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే సాధారణ బదిలీల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు ఈ కొత్త డిస్కమ్ ఏర్పాటుతోనైనా బదిలీలు సాకారమవుతాయని ఆశ పడుతున్నారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ తీరు ఆందోళనకరంగా ఉండటం, రైతు డిస్కమ్ ప్రారంభ తేదీపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఇప్పట్లో సాధారణ బదిలీలు ఉండే అవకాశం లేదని విద్యుత్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కరువు వేళ ఢిల్లీ టూర్లెందుకు?

- కేబినెట్ రద్దు చేసి వెళ్లడం బాధ్యతారాహిత్యం
- ఓట్ల గల్లంతుపై మంత్రి పొన్నంకు బహిరంగ సవాల్
- సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ చీఫ్ రామచందర్ రావు ఫైర్
- ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవపై బీజేపీ అభినందన తీర్మానం

హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరువు నెలకొని, రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అత్యవసర కేబినెట్ భేటీని రద్దు చేసుకుని ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్లడం బాధ్యతారాహిత్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు నేతలతో కలిసి ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. వోట్లు గల్లంతయ్యాయంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. వేల మంది అవసరం లేదని, కనీసం వోట్లు కోల్పోయిన 10 మందిని సీఈవో ఆఫీసుకు తీసుకువస్తే రికార్డులు పరిశీలించేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. నోటీసు ఇవ్వకుండా, విచారణ జరపకుండా ఏ ఒక్క వోటూ డిలీట్ కాదని, అర్హులైన వారి వోటు తొలగించబడిందని నిరూపిస్తే అక్కడికక్కడే నమోదు చేయిద్దామని, నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**రాముడి పేరు ఎత్తే అర్హత లేదు**

గోవా పర్యటనలో బీజేపీని రావణుడితో, కాంగ్రెస్‌ను రాముడితో సీఎం రేవంత్ రెడ్డి పోల్చుకోవడం హాస్యాస్పదమని రామచందర్ రావు అన్నారు. గతంలో శ్రీరాముడు కాల్పనిక పాత్ర అని కోర్టులో అఫిడవిట్ వేసిన కాంగ్రెస్ పార్టీకి రాముడి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. "ముస్లిం ఈజ్ కాంగ్రెస్.. కాంగ్రెస్ ఈజ్ ముస్లిం" అని గతంలో చెప్పిన రేవంత్ రెడ్డికి రాముడి పేరు ఎత్తే అర్హతే లేదని మండిపడ్డారు.

**ప్రధాని మోదీకి అభినందనలు**

ప్రజా జీవితంలో ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల (గుజరాత్ సీఎంగా 12.5 ఏళ్లు, ప్రధానిగా 12 ఏళ్లు) నిస్వార్థ సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ బీజేపీ పక్షాన ఆయనకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేక తీర్మానం చేసినట్లు చెప్పారు. గత పన్నెండున్నర ఏళ్లలో కేంద్రం తెలంగాణ అభివృద్ధికి రూ.13 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్.గౌతంరావు, వీరేందర్ గౌడ్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు రాహుల్‌ని అడ్డుకుంటాం**

రాష్ట్రంలో గంజాయి, కొకైన్, ఎండీఎంఏ వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా దొరుకుతూ తెలంగాణ డ్రగ్స్ మార్కెటింగ్ సెంటర్‌గా మారిందని ఆయన ఆరోపించారు. వీటిని కట్టడి చేయలేని ముఖ్యమంత్రి పక్క రాష్ట్రాల్లో నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రైతులు, దళితులు, బీసీలకు అమలు చేసే వరకు రాహుల్ గాంధీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరించారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):

బతుకమ్మ పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా ఖేందర్ రెడ్డి కొనియాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో ప్రసాద్ కుమార్, సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. బంతి, చామంతి, గునుగు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడారు. ఆడబిడ్డల ఆత్మీయత, ఉత్సాహం మధ్య సాగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అసెంబ్లీ ప్రాంగణం సోమవారం సాయంత్రం రంగురంగుల పూలతో, ఆడపడుచుల ఆనంద కోలాహలంతో కళకళలాడింది. బతుకమ్మ వేడుకల్లో శాసనమండలి సెక్రటరీ డాక్టర్ నరసింహాచార్యులు శాసనసభ సెక్రటరీ ఆర్.తిరుపతి, శాసనసభ, శాసనమండలి ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ మాత్రమే గెలిచేలా అక్రమాలు

- ఎస్ఐఆర్‌తో ఎన్నికల కమిషన్ ద్వారా దుశ్చర్యలు
- ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ సత్యాగ్రహం
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే మా పోరాటం : డిప్యూటీ సీఎం భట్టి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :

భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మాత్రమే గెలిచేందుకు అవకాశం ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఎన్నికల కమిషన్ ద్వారా అక్రమాలు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. దేశ పౌరుల ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) పిలుపు మేరకు ఢిల్లీలో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పౌరుల ఓటు హక్కు అత్యంత బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రాథమిక హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటు హక్కుకు విఘాతం కలిగించే అక్రమాలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బీజేపీ మాత్రమే గెలిచే పరిస్థితులు కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అంశాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొంతకాలంగా దేశ ప్రజల దృష్టికి తీసుకొస్తున్నారని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. ఈ పోరాటం కాంగ్రెస్ పార్టీకి లేదా ఆ పార్టీ నాయకులకు సంబంధించిన ఓట్ల కోసం మాత్రమే కాదని, దేశంలోని ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకునని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**గాంధేయ మార్గంలో సత్యాగ్రహం**



ఓటర్ల హక్కులకు సంబంధించిన సమస్యలను వివిధ రాజ్యాంగ సంస్థల దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ గతంలోనూ ప్రయత్నించిందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రపతిని కలిసి వినతులు సమర్పించడంతోపాటు సంబంధిత వ్యవస్థల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరో రాజ్యాంగ వ్యవస్థ దృష్టికి ఓటు హక్కుల పరిరక్షణ అంశాన్ని తీసుకెళ్లేందుకు ఢిల్లీలో శాంతియుతంగా, గాంధేయ మార్గంలో సత్యాగ్రహం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**తెలంగాణ కాంగ్రెస్ నేతల భారీ భాగస్వామ్యం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ నుంచి మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎనఎస్‌యూఐ, సేవాదళ్ తదితర అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, పౌరుల ఓటు హక్కును కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఎల్నినో పరిస్థితులు పట్టని ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**



కరువు, ఎల్ నీ నో పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే ప్రభుత్వం పట్టింపులేనితనంతో వుందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. తెలంగాణ భవన్లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులంతా ఈరోజు ఉదయం 11 గంటలకు రైతు వేదికలకు రావాలని, సీఎం మాట్లాడతారు అని నిన్న మెసేజ్ లు పంపారు. 12 గంటలకు సీఎం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని నిన్న రాత్రి ఎమ్మెల్యేలకు మెసేజ్ పంపారు. ఉదయం 9.52 నిమిషాలకు వీడియో కాన్ఫరెన్స్ రద్దు అని పంపారు. మళ్లీ 11 గంటలకు ఉంటుందని మెసేజ్ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ రద్దు చేశారు. ఇప్పుడు మధ్యాహ్నం ఒంటి గంటకు సీఎం రాడు కానీ డిప్యూటీ సీఎం వస్తాడు అని చెబుతున్నారు. రాష్ట్ర రైతులతో చిన్న పిల్లల ఆటలాడుతున్నారా? మొన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం ఉంటుందని పొంగులేటి చెప్పారు. సీరియస్ గా మాట్లాడతాం అన్నారు. నిన్న ముఖ్యమంత్రి గోవా వెళ్లారు. మంత్రులు డిల్లీ వెళ్ళారు. పొంగులేటి మాటలు తుస్సు అయ్యాయి. వ్యవసాయ శాఖ అధికారులు రైతులందరూ రావాలని పిలిచారు. ఆ తర్వాత టెక్నికల్ సెషన్ అన్నారు. తర్వాత సీఎస్, ఆ తర్వాత డిప్యూటీ సీఎం మాట్లాడతారని చెప్పారు. ఇంత తీవ్రమైన సమస్యపై ప్రభుత్వానికి ఉన్న బాధ్యత ఇదేనా? కేబినెట్ సమావేశం లేదు.. వీడియో కాన్ఫరెన్స్ కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి.. రైతుల పట్ల, రాష్ట్రం పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో అర్థమవుతోంది అని విమర్శించారు. ఎల్ నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ శాస్త్రవేత్తలు, భారత ప్రభుత్వ సంస్థలు హెచ్చరిస్తున్నా ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోయింది. తొమ్మిది నెలలుగా రైతుల కోసం తీసుకున్న చర్యలేంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలు వేయొద్దంటూ లీకులు ఇప్పించి వార్తలు రాయిస్తున్నారు. రైతులు పంటలు వేయకపోతే ఏం చేయాలి? రైతు కూలీల పరిస్థితి ఏంటి? రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు ఎలా బతకాలి? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో బల్లలు చరిచారు తప్ప క్షేత్రస్థాయిలో ఏం చేశారు అని ప్రశ్నించారు. కాంట్రాక్టులు, విదేశీ పర్యటనలకు సమయం ఉంటుంది కానీ, పేదలకు భరోసా కల్పించడానికి సమయం లేదా అని నిలదీశారు. అసలు ప్రత్యామ్నాయ కార్యాచరణ ఏది? తుమ్మల, పొంగులేటి రైతులకు ఉచిత సలహాలు ఇవ్వడం కాదు.. ప్రభుత్వం ఏం చేయబోతుందో స్పష్టంగా చెప్పాలన్నారు. రైతులు, రైతు కూలీలు వలసలు పోవాలా? గద్వాల జిల్లాకు చెందిన పలువురు కూలీలు కర్ణాటకకు వలస వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వారిలో ఇద్దరు, ముగ్గురు ప్రాణాలు కోల్పోగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఎక్కువమంది దళిత బిడ్డలే. మేం అధికారంలో ఉన్నప్పుడు వలసలు పోయిన వారిని తిరిగి తీసుకొచ్చాం. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లే పరిస్థితి వచ్చింది. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? యాసంగిలో పంటలు వేయొద్దంటే రైతులు, రైతు కూలీలు ఎలా బతకాలి? కేబినెట్ సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేరా? రైతుల సమస్యల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని ఢిల్లీకి వెళ్తారా?ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉంటే కనీసం వీడియో కాన్ఫరెన్స్‌లోనైనా పాల్గొనలేరా? రైతులకు భద్రత కల్పించాలి. భరోసా ఇవ్వాలి. కానీ ఈ ప్రభుత్వం రైతులను భయపెడుతోంది. ఈ రెండు బాధ్యతల్లోనూ పూర్తిగా విఫలమైంది. బొగ్గు కొరతకు, విద్యుత్ కోతలకు మీ నిర్లక్ష్యమే కారణం. బొగ్గు లేదంటే ఎల్ నినో అంటారు. కరెంట్ లేదంటే ఎల్ నినో అంటారు. నీళ్లు లేవంటే ఎల్ నినో అంటారు. అసలు బొగ్గు కొరతకు ఎల్ నినోకు సంబంధం ఏమిటి? నైనీ బొగ్గు గనిలోని బొగ్గును తీసుకొచ్చి ముందుగానే నిల్వలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేదు? మీ ముందుచూపు లేమి, వైఫల్యం, నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. డైవర్షన్ రాజకీయాలు చేయాలంటే ముందుంటారు. కానీ రైతుల సమస్యలు పరిష్కరించాల్సి వస్తే మాత్రం పట్టించుకోరు అని వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాలు ముందుగానే అప్రమత్తమై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రభుత్వం మాత్రం యూనిట్‌కు రూ.10, రూ.15 పెట్టినా విద్యుత్ దొరకడం లేదని చెబుతోంది. ముందు ఎందుకు ఒప్పందాలు చేసుకోలేదు అని ప్రశ్నించారు. అక్కడ లేని కరెంట్ కొరత తెలంగాణలోనే ఎందుకు ఉంది? రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా రావడం లేదు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయి. పొలాల్లో ఉండాల్సిన రైతులు సబ్‌స్టేషన్ల ముందు ఆందోళనలు చేస్తున్నారు. నీళ్లు ఉన్నా మోటార్లు నడపలేని అసమర్థ ప్రభుత్వం. కృష్ణా నీళ్లను 700 వందల కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి చంద్రబాబు తరలిస్తున్నడు.. కానీ తెలంగాణలో దేవాదుల ప్రాజెక్టు మోటార్లు నడపరు. కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సక్రమంగా వినియోగించరు. పాలమూరు నీళ్లను ఎత్తకుండా ఇక్కడి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇతర ప్రాంతాలకు నీళ్లు తరలించే పరిస్థితి వస్తోంది అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహిగా మిగిలిపోతున్నారు. కేసీఆర్ ట్రయల్ రన్ నిర్వహించిన ప్రాజెక్టుల రిజర్వాయర్లను మూడేళ్లయినా ఎందుకు నింపలేకపోతున్నారు? సమ్మక్క సాగర్ వద్ద ఈరోజు కూడా సుమారు 30 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. దాదాపు రెండున్నర టీఎంసీల నీరు ప్రవహిస్తోంది. అలాంటి పరిస్థితిలో దేవాదుల మోటార్లు నడపమంటే ఎనిమిది గంటలే నడుపుతామని చెబుతున్నారు. మీ అసమర్థత వల్లే వరంగల్ జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ చేస్తే వాటి జీవితకాలం తగ్గుతుందని చెప్పినా పట్టించుకోలేదు. పది మోటార్లు నడవాల్సిన దేవాదులలో రెండు మోటార్ల బేరింగులు దెబ్బతిన్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. కల్వకుర్తిలో ఐదు మోటార్లను 24 గంటలూ నడిపితే పాలమూరులో సగం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చు. మూడేళ్లుగా పనులు సక్రమంగా చేసి ఉంటే పాలమూరు ప్రాజెక్టులో 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేది. మీ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. బొగ్గు లేక కరెంట్ లేదు. కరెంట్ లేక నీళ్లు లేవు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. సింగూరు ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారు? గత ఏడాది సింగూరు ప్రాజెక్టులో 29 టీఎంసీల నీరు ఉండేది. ప్రాజెక్టును ఏడాదిలో బాగు చేస్తామని చెప్పి, ఉన్న నీటిని వదిలేశారు. కానీ ఒక్క పని కూడా పూర్తి చేయలేదు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్‌కు నీటిని అందించే కీలకమైన సింగూరు ప్రాజెక్టు నేడు ఖాళీగా ఉంది. మరమ్మతులు చేయడంలో ఎందుకు విఫలమయ్యారు? దీనికి బాధ్యులెవరు? బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ప్రస్తుతం ప్రాజెక్టులో మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అందులో ఒక టీఎంసీ

# అంతర్జాతీయ శాసనసభల మధ్య సహకారం అవశ్యం

**హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతానికి అంతర్జాతీయ శాసనసభల మధ్య పరస్పర సహకారం అవసరం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లు అన్నారు. జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం తెలంగాణ అసెంబ్లీని సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో జపాన్ దేశానికి చెందిన హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రిఫెక్చరల్ ప్రభుత్వ ప్రతినిధుల బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అంతకు ముందు జపాన్ ప్రతినిధుల బృందానికి శాసనసభ తరఫున ఘన స్వాగతం పలికారు. భారత్, జపాన్‌ల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం, సహకారానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని సుఖేందర్ రెడ్డి అన్నారు. జపాన్ దేశం సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. రాష్ట్రం కూడా సమాచార సాంకేతికత, ఫార్మా, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలతోపాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్రం, జపాన్‌లోని హిరోషిమా ప్రాంతం మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హిరోషిమా నగరం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్ర విధ్వంసాన్ని ఎదుర్కొన్నప్పటికీ శాంతి, పునర్నిర్మాణం, అభివృద్ధికి ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని అన్నారు. హిరోషిమా ప్రజల ఆత్మవిశ్వాసం, పట్టుదల, శాంతి సందేశం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచంలో శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధి సాధించేందుకు దేశాల మధ్య పరస్పర సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభల పాత్ర ఎంతో కీలకమని, వివిధ దేశాల శాసనసభల మధ్య జరిగే ఇలాంటి సమావేశాలు శాసన ప్రక్రియలు, పరిపాలనా విధానాలు, ప్రజాస్వామ్య విలువలపై పరస్పర అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి జపాన్‌లోని మియోషి నగరంతో ఉన్న సోదర నగర సంబంధాలు ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక, సామాజిక అనుబంధానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో జపాన్ పెట్టుబడులు మరింత పెరగాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసేందుకు పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. జపాన్ ప్రతినిధుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పర్యటన భారత్‌జపాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని సుఖేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్, జపాన్ దేశాల మధ్య చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయని, రెండు దేశాలు ప్రజాస్వామ్య విలువలు, శాంతి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శాసనసభను జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధులు సందర్శించడం ఎంతో సంతోషకరమని అన్నారు. తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలు, విద్య, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, పరిశోధన, పారిశ్రామిక రంగాలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జపాన్‌కు చెందిన పారిశ్రామిక సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, తద్వారా రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాల్లో జపాన్ సాంకేతిక పరిజ్ఞానం, తెలంగాణలోని మానవ వనరులను సమన్వయం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య దేశాల్లో శాసనసభలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయని, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, జవాబుదారీతనం పెంపొందించడంలో శాసనసభల పాత్ర అత్యంత ముఖ్యమైనదని వివరించారు. తెలంగాణ శాసనసభ, హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ మధ్య శాసన విధానాలు, సభా నిర్వహణ, శాసనసభ కమిటీల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై పరస్పర అనుభవాలను పంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. రెండు ప్రాంతాల శాసనసభల మధ్య ప్రతినిధుల పర్యటనలు, అధ్యయన కార్యక్రమాలు, పరస్పర చర్చలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. తెలంగాణ, జపాన్ మధ్య విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం అధికారిక పర్యటనగా మాత్రమే కాక తెలంగాణజపాన్ ప్రాంతాల మధ్య భవిష్యత్తు సహకారానికి బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల తరఫున జపాన్ ప్రతినిధులకు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తూ, ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని గడ్డం ప్రసాద్ కుమార్ గారు ఆకాంక్షించారు. సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనమండలి సెక్రటరీ డాక్టర్ నరసింహాచార్యులు, శాసనసభ సెక్రటరీ రెండ్ల తిరుపతి, జపాన్ ప్రతినిధుల బృందం సభ్యులు, శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసింగ్ కూడా మారాలి

- **ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే**
- **డీజీపీ సీవీ ఆనంద్**
- **112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్**

**హైదరాబాద్, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :**

పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టమని, ప్రజలకు సేవ చేయడంతోపాటు వారి ప్రాణాలను కాపాడే అరుదైన అవకాశం పోలీసు శాఖలో పనిచేసేవారికి లభిస్తుందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభాలో సుమారు 90 వేల మందికే పోలీసు యూనిఫాం ధరించే అవకాశం ఉందని, ఇది మొత్తం జనాభాలో 0.3 శాతం మాత్రమేనని వివరించారు. రోజూ కనీసం 50 మంది కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకు ఉంటుందన్నారు. నిజాయతీ, నైతిక విలువలను విస్మరించరాదని, కుల, మత, రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. 2014 తర్వాత పూర్తిస్థాయిలో శిక్షణ ముగించుకుని బయటకు వస్తున్న తొలి డీఎస్పీ బ్యాచ్ కావడంతో దీనికి ప్రత్యేకత ఉందన్నారు. 44 వారాలపాటు చట్టాలు, దర్యాప్తు విధానాలు, ఔట్‌డోర్ శిక్షణ, క్రీడల్లో శిక్షణ పొందిన అధికారులను అభినందించారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసిస్తూ అకాడమీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారన్నారు.

**30 ఏళ్ల వృత్తి జీవితానికి పునాది**

పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా చేసే ప్రమాణం అధికారుల 3035 ఏళ్ల వృత్తి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని డీజీపీ సూచించారు. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో, ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహిస్తానని చేసిన ప్రమాణాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అకాడమీలో శిక్షణ పూర్తయిన తర్వాత మరో 46 వారాలపాటు క్షేత్రస్థాయిలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ దశలోనూ అదే శ్రద్ధ, క్రమశిక్షణ, నిజాయతీతో వ్యవహరించాలని సూచించారు.

**నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి**

మీరు నాయకులుగా ఎంపికయ్యారు.. మీ నాయకత్వ లక్షణాలను విధుల్లో నిరూపించుకోవాలని డీజీపీ అన్నారు. ధైర్యం, దార్శనికత, నైతిక విలువలు, నిష్పాక్షికత, బృంద స్ఫూర్తి, సంభాషణ నైపుణ్యాలు, కష్టపడే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, వినయం.. ఈ పది లక్షణాలను ప్రతి అధికారి అలవర్చుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో నైతిక విలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదన్నారు.

**నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి**

తాము యూనిఫాం ధరించిన రోజుల్లో నక్సలిజం ప్రధాన సవాలుగా ఉండేదని, ఆ సమస్యను పోలీసులు సమర్థంగా ఎదుర్కొన్నారని డీజీపీ గుర్తు చేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, రోడ్డు భద్రత, ఇతర కొత్త తరహా సవాళ్లు పోలీసుల ముందున్నాయని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు శాఖలో సంస్థాగత మార్పులు చేపట్టామని చెప్పారు. గ్రేహౌండ్స్ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతోపాటు ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఫాస్ట్, టీజీ స్పార్క్ వంటి విభాగాలను బలోపేతం చేసి కొత్త సవాళ్లను ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు కూడా ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.

**ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి**

పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం, చురుకుదనం, వృత్తిపరమైన నైపుణ్యాలు అత్యంత ముఖ్యమని డీజీపీ అన్నారు. యూనిఫాం ధరించిన తొలిరోజు ఉన్న ఉత్సాహం, క్రమశిక్షణ, ఫిట్‌నెస్ 30 ఏళ్ల తర్వాత కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, సమర్థవంతమైన నాయకులుగా ఎదగాలని డీఎస్పీలకు పిలుపునిచ్చారు.




**112 సంఖ్యకు ప్రత్యేక అనుబంధం : అకాడమీ డైరెక్టర్**

పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ 112 సంఖ్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజల అత్యవసర సేవల కోసం తెలంగాణ పోలీసు వ్యవస్థలో 112 సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు 112 మంది డీఎస్పీలు ప్రజా సేవలోకి అడుగుపెట్టడం విశేషమని పేర్కొన్నారు. వీరిలో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు ఉన్నారు. మల్టీ జోన్1 నుంచి 51మంది, మల్టీ జోన్2 నుంచి 61 మంది ఎంపికయ్యారు. విద్యార్హతలపరంగా 79మంది డిగ్రీ పట్టభద్రులు, 31మంది పీజీ పూర్తి చేసిన వారు ఉన్నారు. మరో ఇద్దరిలో ఒకరు ఎంబీబీఎస్, మరొకరు బీడీఎస్ పట్టా పొందారు. ఈ బ్యాచ్‌లో గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసిన వారు 45మంది, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసిన వారు 12మంది ఉండగా కొత్తగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడుతున్న వారు 55మంది ఉన్నారు. గతంలో పోలీసు శాఖలో ఎస్సైలుగా పనిచేసిన నలుగురు ప్రస్తుతం డీఎస్పీలుగా ఎంపికయ్యారు. శిక్షణ పొందుతూనే 2026లో యూపీఎస్సీ పరీక్షల్లో జి.సృజన 55వ ర్యాంకు, డి.ప్రవీణ్‌కుమార్ 795వ ర్యాంకు సాధించడం విశేషం. ఆరు వారాల ఫౌండేషన్ శిక్షణను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అందించినట్లు చెప్పారు. క్షేత్రస్థాయి అనుభవం కల్పించేందుకు మేడారం జాతర, వినాయక చవితి, ఇతర ప్రధాన కార్యక్రమాల్లో విధులు నిర్వర్తించే అవకాశం కల్పించామన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈగల్ వంటి విభాగాలతో శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. పోలీసుల విధి ప్రజలకు న్యాయం చేయడమేనని, వారి పనితీరును బట్టే ప్రజలు వారిని అంచనా వేస్తారని అన్నారు.

**నేహా అగర్వాల్‌కు సీఎం రివాల్వర్.. 9 విభాగాల్లో ఉత్తమ ప్రతిభకు ట్రోఫీలు, పతకాలు**

శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేహా అగర్వాల్ ముఖ్యమంత్రి రివాల్వర్‌తోపాటు మరో మూడు పురస్కారాలను అందుకున్నారు. బెస్ట్ ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు సీఎం రివాల్వర్, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకం, కోన రామచంద్రారెడ్డి స్మారక బంగారు పతకం, ఇండోర్ సబ్జెక్టుల్లో ప్రతిభకు హోంమంత్రి బేటన్ ఆమెకు లభించాయి. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకంతోపాటు రూ.5,000 నగదు బహుమతి కూడా అందుకున్నారు. ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారిలో ఔట్‌డోర్ సబ్జెక్టుల్లో ఎల్.శ్రీకాంత్ డీజీపీ ట్రోఫీ, ఫైరింగ్‌లో టి. జాకబ్ అభిషేక్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో డి. చందన, క్రిమినాలజీలో ఆదిశేషురెడ్డి ఎనఐసీఎఫ్ఎస్ పతకాలు సాధించారు. దర్యాప్తులో ఉత్తమ ప్రతిభకు ఆర్.సాయి కిరణ్ రెడ్డి డైరెక్టర్ పతకాన్ని దక్కించుకున్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీనియర్ పోలీసు అధికారులు, రిటైర్డ్ పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది, శిక్షణ పొందిన డీఎస్పీల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల లంచం తీసుకుంటూ సర్వేయర్ అరెస్ట్

**రంగారెడ్డి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

భూ సర్వే నివేదిక జారీ చేసేందుకు రూ.20 లక్షలు లంచం తీసుకుంటుండగా మండల సర్వేయర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించి ఆయనను కూడా అరెస్ట్ చేశారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం భూమిని సర్వే చేసి, జాయింట్ ఇన్‌స్పెక్షన్ సర్వే నివేదిక ఇచ్చేందుకు అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది.

**తొలుత రూ.30 లక్షలు డిమాండ్**

ఏసీబీ ప్రెస్‌నోట్ ప్రకారం.. నివేదిక జారీ చేసేందుకు నిందితులు మొదట రూ.30 లక్షలు డిమాండ్ చేశారు. అనంతరం బేరసారాల ద్వారా రూ.20 లక్షలకు అంగీకరించారు. తహసీల్దార్ బి. సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల సర్వేయర్ బటుక శ్రీనివాసులు ఫిర్యాదుదారుడి నుంచి నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సర్వేయర్ చేతి వేళ్లకు నిర్వహించిన రసాయన పరీక్షల్లో సానుకూల ఫలితాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**ప్రత్యేక కోర్టులో హాజరు**

ఈ కేసులో సర్వేయర్ బటుక శ్రీనివాసులు, తహసీల్దార్ బి. సుదర్శన్‌రెడ్డిని అరెస్ట్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది. ఇద్దరినీ హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపింది. ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచామని, కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొంది. ప్రభుత్వ విధుల్లో అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# ఎన్‌హెచ్65 విస్తరణను వేగవంతం చేయాలి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

హైదరాబాద్‌విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి65 (ఎన్‌హెచ్65) విస్తరణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు దిల్లీలో ఆయనతోపాటు సభ్యులు (ప్రాజెక్టులు) విప్నేష్ శర్మతో మంత్రి సమావేశమై ఈ కీలక ప్రాజెక్టుపై చర్చించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ జాతీయ రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి విస్తరణకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని అధికారులను కోరారు.

**నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లు +2సర్వీస్ రోడ్లు విస్తరణ**

ప్రతిపాదిత ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల రహదారిని ఆరు లేన్లుగా విస్తరించడంతోపాటు ఇరువైపులా సర్వీస్ రోడ్లు, నియంత్రిత ప్రవేశ సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ విస్తరణ పూర్తయితే వాహనాల రాకపోకలు సులభతరమవడంతోపాటు ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదాల నివారణకు, రహదారి భద్రతను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని వివరించారు.

**2027 జనవరి నాటికి పనులు ప్రారంభిస్తాం: ఎన్‌హెచ్ఏఐ చైర్మన్**

మంత్రి విజ్ఞప్తిపై స్పందించిన ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్ ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్ల దాఖలుకు 2026 నవంబర్ 11 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జనవరి నాటికి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజల ప్రాణాల భద్రతే ప్రాధాన్యం**

హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారి వేలాదిమంది ప్రయాణికులు, వాహనదారులకు నిత్యం కీలక రవాణా మార్గంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా విస్తరణ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని స్పష్టం చేశారు. రహదారుల అభివృద్ధి అంటే కేవలం ప్రయాణ సౌకర్యాలను పెంచడమే కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడటం, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమివ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానాన్ని బలోపేతం చేయడం కూడా అని మంత్రి పేర్కొన్నారు. ఎన్‌హెచ్65 విస్తరణ పనులు సకాలంలో పూర్తయ్యేలా కేంద్ర సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి





- ఈ రబీ సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండాలి..
- తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలి
- డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ల వినియోగంతో నీటి పొదుపు
- రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

**రామాయంపేట, అక్టోబర్ 12 (సిరి న్యూస్)**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు పిలుపు ఇచ్చారు. సోమవారం రామాయంపేటలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, కార్యక్రమం అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 76 రైతు వేదికల్లో ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాన్ని రైతులు వీక్షిస్తున్నారన్నారు. మూడు లక్షల 14 వేల ఎకరాలు వరి సాగు చేయాల్సి ఉండగా ఏలేనో ప్రభావంతో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహనతో రైతులు కేవలం 01 లక్ష 94 వేల ఎకరాలు మాత్రమే వరి సాగు చేయడం జరిగిందన్నారు. నీటి ఎద్దడిని అధిగమించే విధంగా మిగతా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి సాగు చేస్తున్నారన్నారు. గతంలో కంటే 28 వేల ఎకరాలు అధికంగా అంతర్ పంటలు పండిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే నెలల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం



ఉన్నందున, అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటల సాగు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేపట్టి, పంటకు అవసరమైన నీరు అందుబాటులో లేకపోతే రైతులు పెట్టిన పెట్టుబడిని కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పంట నష్టపోతే రైతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలైన పప్పుధాన్యాలు మినుములు, పెసర్లు, శనగలు, కందులు, అలాగే నూనె గింజల పంటలైన వేరు శనగ, పొద్దు తిరుగుడు, కుసుమలు, నువ్వులు, తదితర పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న భూమి, నీటి వనరులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏ పంట సాగు చేయాలనే విషయాన్ని నిర్ణయించుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకొని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని పేర్కొన్నారు.

**వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలి**

ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల సాగు విధానాల్లో అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. వర్షపాత అంచనాలు, సాగునీటి లభ్యత, పంటలకు అవసరమయ్యే నీటి పరిమాణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేపట్టాలని తెలిపారు. ఒకసారి పంట సాగు ప్రారంభించిన తర్వాత నీటి కొరత ఏర్పడితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందువల్ల ముందుగానే ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని సూచించారు. తక్కువ నీటితో పండే పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులు, సూక్ష్మ సేద్య విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.

**డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ల వినియోగానికి ప్రాధాన్యత**

సాగునీటి కొరతను అధిగమించేందుకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పంటలకు అవసరమైన నీటిని అందించవచ్చని తెలిపారు. సూక్ష్మ సేద్య పరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం వరకు, జనరల్, ఓబీసీ వర్గాలకు చెందిన రైతులకు 80 శాతం వరకు సబ్సిడీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు తమకు అవసరమైన సూక్ష్మ సేద్య పరికరాల వివరాలను సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులకు అందించి, అర్హతను బట్టి ప్రభుత్వ సహాయాన్ని పొందాలని సూచించారు. ఈ విషయంలో రైతులకు అవసరమైన మార్గదర్శకాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులో ఉండాలి**

గ్రామాల్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులోకి తీసుకొచ్చిన విక్రయ కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. రాబోయే పంటల సాగుకు అవసరమైన ఇతర వ్యవసాయ ఉత్పాదకాలు కూడా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు తమకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర ఇన్‌పుట్స్‌పై ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ..రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులు, ప్రభుత్వ సబ్సిడీలు, వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వరి పంటను ఎట్టిపరిస్థితుల్లోనూ వేయకూడదని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు వెళ్లాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగు చేసిన రైతులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సిపిఓ సురేష్ మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, నాలుగో అవార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా, 11వ వార్డ్ కౌన్సిలర్ డాకీ శ్యామల స్వామి, రెండో వార్డ్ కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, ఆదర్శ రైతు అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎం, మంత్రులు ఢిల్లీ చక్కర్లు కొడుతున్నారు

- లిక్కర్ కంపెనీలకు నీటి సరఫరాపైనే శ్రద్ధ
- అన్నదాతలకు సాగునీరు అందించడంలో లేదు
- ఎల్‌నినోను ఎదుర్కోవడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో అల్లాడిపోతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులకు మాత్రం ఢిల్లీ పర్యటనలే ముఖ్యమయ్యాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రైతుల కష్టాలను పట్టించుకోకుండా, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల కోసం ప్రదక్షిణలు చేయడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తాగు, సాగునీటి సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులు నీటి కోసం నానా తంటాలు పడుతుంటే.. బీరు, లిక్కర్ కంపెనీలకు మాత్రం ఎలాంటి కొరత రాకుండా నీటిని సరఫరా చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చింతా ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. సింగూరు ప్రాజెక్టులోని నీటిని తాగునీటి అవసరాలకు, రైతుల సాగుకోసం వినియోగించాల్సింది పోయి.. అబ్కారీ శాఖ మంత్రి స్వయంగా లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రాకుండా చూస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. లిక్కర్ కంపెనీలపై ఉన్న ప్రేమ అన్నదాతలపై ఎందుకు లేదని నిలదీశారు. రైతుల ప్రయోజనాలను గాలికి వదిలేసి పరిశ్రమల అవసరాలకు పెద్దపీట వేయడం రాజ్యాద్రోహంతో సమానమని దుయ్యబట్టారు.

**విద్యుత్ కోతలతో బతుకులు ఆగం..**

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో ప్రతికూల పరిస్థితులు ఎదురుకానున్నాయని తెలిసినా, ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఫల్యం వల్లే మళ్లీ రాష్ట్రంలో విద్యుత్ కోతల గోల మొదలైందని ఆరోపించారు. ఇప్పటికే నీటి సమస్యతో సతమతమవుతున్న రైతులపై విద్యుత్ కోతలు పిడుగులా పడుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి నిరంతరాయంగా నాణ్యమైన కరెంటు అందించాలని డిమాండ్ చేశారు.

**సమావేశాల రద్దు ప్రభుత్వ భయానికి నిదర్శనం..**

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న గంభీరమైన సమస్యలపై చర్చించేందుకు రైతు వేదికల వద్దకు రావాలని ఉదయం అధికారుల ద్వారా సమాచారం ఇచ్చి, చివరి నిమిషంలో ఆ కార్యక్రమాలను రద్దు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చింతా ప్రభాకర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దమ్ములేకనే కాంగ్రెస్ నేతలు సమావేశాలను రద్దు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ పర్యటనలు, ప్రకటనలు మానుకుని క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే అన్నదాతల ఆగ్రహాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు వైపు ప్రతిపక్షాల మహా ప్రదర్శన

**దిల్లీ,**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, వోటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ నిలిపివేత డిమాండ్ తో ప్రతిపక్ష ఇండియా కూటమి సోమవారం దిల్లీలో భారీ ప్రదర్శన నిర్వహించింది. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తదితరులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కన్నాట్ ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వైపు బయలుదేరిన నిరసనకారులను పోలీసులు భగవాన్ దాస్ రోడ్డులో బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రదర్శనను నిలు వరించినప్పటికీ, ప్రతిపక్షాల న్యాయవాదుల బృందం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో కొన్ని రోజులుగా వీధుల్లో సాగుతున్న ఉద్యమం సోమవారం న్యాయస్థానానికి కూడా చేరింది.

**రాహుల్ తో కలిసి నేహా బోరా ప్రదర్శన**

కన్నాట్ ప్లేస్‌బారాఖంబా రోడ్డు పరిసరాల్లో పెద్ద సంఖ్యలో ప్రతిపక్ష మొదటిపేజీ తరువాయి...
కార్యకర్తలు, విద్యార్థులు, పౌరసమాజ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సుప్రీంకోర్టు వైపు ప్రదర్శన సాగింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కలిసి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) నాయకురాలు నేహా బోరా నడవడం ప్రత్యేకం గా కనిపించింది. అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, ఎం.ఏ. బేబీ, సుప్రియా సూలే, యోగేంద్ర యాదవ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు నేతలు ప్రత్యేక వాహనాల్లో ప్రయాణించగా, కార్యకర్తలు అంచనాలకు మించి రహదారులపై ప్రదర్శన కొనసాగించారు.

**సాయంత్రం సుప్రీంకోర్టులో పిటిషన్**

సాయంత్రం 4:35 గంటల ప్రాంతంలో రాహుల్ గాంధీ తరపు న్యాయవాది ఎస్. ప్రసన్న సుప్రీంకోర్టులో పిటిషన్ సమర్పించి నట్లు తెలుస్తుంది ఈ పిటిషన్పై 11 మంది ఇండియా కూటమి నాయకుల పేర్లు ఉన్నాయి. వారిలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సౌగత రాయ్, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, సంజయ్ రౌత్, ఎం.ఏ. బేబీ, డి. రాజా, మహువా మోరీ, సుప్రియా సూలే, ఈటీ మహమ్మద్ బషీర్ ఉన్నారు. పిటిషన్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పాటు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలను కూడా ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఎస్ఆర్ ప్రక్రియలో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలను, ఎన్నికల సంఘం నిర్ణయాల చట్టబద్ధతను పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు.కేసు వివరాలు: రాహుల్ గాంధీ తదితరులు వర్సెస్ భారత ఎన్నికల సంఘం డైరీ నంబర్ 64196/2026. పిటిషన్ దాఖలైనప్పటికీ, అందులోని ఆరోపణలపై సుప్రీంకోర్టు ఇంకా తీర్పు ఇవ్వలేదు.

**ఎన్నికల కమిషనర్ కు రాహుల్ హెచ్చరిక**

ప్రదర్శనకు ముందు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ జ్ఞానేశ్ కుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, వాటికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి, తనకు తెలిసిన విషయాలను వెల్లడించాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించడంలేదన్నది రాహుల్ గాంధీ ప్రధాన ఆరోపణ. కాగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ను ప్రత్యక్షంగా కలవాలని ప్రతిపక్షాలు కోరగా ఆయన అంగీకరించలేదు.



# జంతర్ మంతర్‌లో ధర్నాలు, నిరసనలపై నిషేధం

- ట్రాఫిక్ ఇబ్బందులు, భద్రతా కారణాలతో ఢిల్లీ పోలీసుల నిర్ణయం
- ల్యూటియన్స్ ఢిల్లీలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వెల్లడి
- నిరసనలకు ప్రత్యామ్నాయంగా మూడు వేదికల కేటాయింపు
- రాంలీలా మైదాన్, బురాడీ మైదాన్, సీబీడీ గ్రౌండ్స్‌లో అనుమతితో ఆందోళనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:**

దేశ రాజధానిలో నిరసనలు, ధర్నాలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్ మంతర్‌లో ఆందోళనల నిర్వహణపై ఢిల్లీ పోలీసులు నిషేధం విధించినట్లు సమాచారం. ట్రాఫిక్ సమస్యలు, భద్రతాపరమైన ఇబ్బందులు, స్థానికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయంగా మూడు ప్రాంతాలు**

జంతర్ మంతర్ వద్ద వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు తరచూ నిర్వహిస్తున్న నిరసనల కారణంగా ల్యూటియన్స్ ఢిల్లీలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పోలీసులు తెలిపారు. అయితే, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కుకు అవకాశం కల్పిస్తూ ప్రత్యామ్నాయంగా మూడు ప్రాంతాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇకపై రాంలీలా మైదాన్, బురాడీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్స్‌లో ముందస్తు అనుమతి తీసుకుని నిరసనలు నిర్వహించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు సమాచారం.



# ఫారం-6పై తీర్పు ఇవ్వలేదు.. ఈసీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- బిహార్ ఎస్ఐఆర్‌లో కొత్త ఫారం-6కు ఆమోదం తెలపలేదని స్పష్టీకరణ
- కోర్టు తీర్పును తప్పుగా ప్రస్తావించడంపై సీజేఐ అసహనం
- దరఖాస్తులో మార్పులు ఎవరు చేశారో రికార్డులు పరిశీలిస్తామని వెల్లడి
- సెప్టెంబర్ 26న ఈసీ విడుదల చేసిన ప్రకటనపై మరోసారి స్పష్టత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:**

బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కొత్త ఫారం6కు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందన్న ఎన్నికల సంఘం ప్రకటనపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ ఫారంపై తాము ఎలాంటి తీర్పు ఇవ్వలేదని స్పష్టం చేసింది. దరఖాస్తులో మార్పులు ఎవరు చేశారన్నది రికార్డులను పరిశీలించి తేలుస్తామని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) వ్యాఖ్యానించారు.

**తీర్పులో ప్రస్తావనే లేదు**

బిహార్ ఎస్ఐఆర్ కేసు విచారణ సందర్భంగా సవరించిన ఫారం6కు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని ఎన్నికల సంఘం పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. ఎస్ఐఆర్‌పై విచారణ సమయంలో కొత్త ఫారం 6 అంశం తమ ముందుకు రాలేదని, దానిపై ఎలాంటి తీర్పు ఇవ్వలేదని తేల్చిచెప్పింది.

**మరోసారి స్పష్టీకరణ**

2026 మేలో వెలువడిన బిహార్ ఎస్ఐఆర్ తీర్పులో కొత్త ఫారం 6ను సమర్థించినట్లు ఎన్నికల సంఘం సెప్టెంబర్ 26న పత్రికా ప్రకటన విడుదల చేసింది. అయితే, అక్టోబర్ 5న ఇతర పిటిషన్ల విచారణ సందర్భంగా ఈ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఫారంలో చేసిన మార్పులకు తాము ఆమోదం తెలపలేదని స్పష్టం చేసింది. తాజాగా సోమవారం మరోసారి ఇదే విషయాన్ని పునరుద్ఘాటించడంతో ఎన్నికల సంఘం ప్రకటనపై చర్చ మొదలైంది.

# సుప్రీంకోర్టు తలుపులు అందరికీ తెరిచే ఉంటాయి: సీజేఐ

- విపక్ష నేతలకు అపాయింట్‌మెంట్ నిరాకరణపై సూర్యకాంత్ వివరణ
- శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని లేఖలో పేర్కొన్న వైనం
- సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఇండియా కూటమి పాదయాత్ర

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు ఇండియా కూటమి నేతలు చేసిన ప్రయత్నం ఫలించలేదు. అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడానికి గల కారణాలను సీజేఐ వివరించారు. ఆదివారమే ఈ విషయంపై విపక్ష నేతలకు లేఖ రాశానని, వారిని కలిస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉన్నందునే సమావేశానికి అంగీకరించలేదని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని స్పష్టం చేశారు.

**నేడు సుప్రీంకోర్టుకు పాదయాత్ర**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష పార్టీలు కొద్దిరోజులుగా ఢిల్లీలో నిరసనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుప్రీంకోర్టు వరకు పాదయాత్ర నిర్వహించాలని ఇండియా కూటమి నేతలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌తోపాటు ఇతర విపక్ష పార్టీల నాయకులు పాల్గొననున్నారు. పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

# కబ్జాపై కొరడా.. ప్రహరీ గోడ వరకేనా?!





- **ప్రహరీ గోడ కూల్చివేతతోనే సరి.. మిగిలిన నిర్మాణాలపై చర్యలేవీ?**
- **ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు**
- **ప్రభుత్వ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి**



**సంగారెడ్డి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు పాక్షికంగానే ఉంటున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 164లో సుమారు 230 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు నోటీసులు జారీ చేసిన అధికారులు, ప్రహరీ గోడను కూల్చివేసి మిగిలిన నిర్మాణాలను వదిలేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంతోష్‌రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేసి, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

**ప్రహరీ గోడ మాత్రమేనా?**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆర్డీవో తహశీల్దార్‌కు ఫోన్ చేసి వివరాలు అడిగారని సంతోష్‌రెడ్డి తెలిపారు. దీనికి స్పందించిన తహశీల్దార్.. కూల్చివేత పరిధిలో ప్రహరీ గోడ మాత్రమే ఉందని చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే, సంబంధిత బిల్డర్‌కు జారీ చేసిన నోటీసులో 230 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ప్రస్తావించారని గుర్తుచేశారు. నోటీసులో 230 గజాల ఆక్రమణను పేర్కొని, ఉన్నతాధికారులకు మాత్రం ప్రహరీ గోడ గురించే వివరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

**నోటీసులిచ్చినా.. పూర్తిస్థాయి చర్యలేవీ?**

ప్రభుత్వ భూమి ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ అధికారులు గతంలో విచారణ చేపట్టి, తెలంగాణ భూ ఆక్రమణల నిరోధక చట్టం 1905లోని సెక్షన్ 7 కింద సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, ఆక్రమణకు గురైన స్థలంలో పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని సంతోష్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.

**ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలి**

సర్వే నంబర్ 164లో ప్రభుత్వ భూమి హద్దులను స్పష్టంగా నిర్ధారించి, ఆక్రమణకు గురైన స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని సంతోష్‌రెడ్డి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. మిగిలిన నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు.

# గణిత ఉపాధ్యాయురాలు కీర్తి చంద్రికకు టీచర్ ఎక్సలెన్స్ అవార్డు–2026






- **హైదరాబాద్‌లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పురస్కారం ప్రదానం**


TEACHER EXCELLENCE AWARD - 2026
This certificate goes to,
Keerthi Chandrika Matam
for being the best teacher of the year excellence,
Demonstrated exceptional leadership in educational reform and commitment to student success in and out of the classroom.
VENUE : HYDERABAD
DATE : 11-10-2026
GIVEN BY: Sharada Educational Society Hyderabad
Dr PATNAM KAMALA MANOHAR, Chairman

**పటాన్ చెరు, అక్టోబర్ 12, (సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలి గా పనిచేస్తున్న మఠం కీర్తి చంద్రిక కు టీచర్ ఎక్సలెన్స్ అవార్డు-2026 లభించింది. హైదరాబాద్ లో అక్టోబర్ 11న శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ ఆధ్వర్యం లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేశారు. విద్యా రంగంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ గత ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాలను అందజేస్తోంది. విద్యార్థుల విజయానికి కృషి చేయడం, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించడం, విద్యా సంస్కరణల పట్ల నిబద్ధతతో వ్యవహరించడం వంటి అంశాలను గుర్తిస్తూ కీర్తి చంద్రిక కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆమెకున్న అంకిత భావానికి గుర్తింపుగా నిలుస్తుందని విద్యాభిమానులు పేర్కొన్నారు. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడానికి ప్రేరణనిస్తుందని భావిస్తున్నారు.

# సర్వీస్ రోడ్డుపై పార్కింగ్ పోటు







- **ట్రాఫిక్ జామ్‌తో కాలనీవాసుల అవస్థలు**
- **ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు**
- **చర్యలు తీసుకోకుంటే ధర్నాకు దిగుతాం**

**రామచంద్రాపురం, అక్టోబర్ 12 (సిరి న్యూస్) :**

సర్వీస్ రోడ్డుపై అక్రమ పార్కింగ్‌తో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామచంద్రాపురం పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ సమీపంలో హెచ్‌ఐజీ గేట్ నుంచి డీమార్ట్ వరకు ఇసుక లారీలు, కార్ల షోరూమ్ వాహనాలు, వివిధ కంపెనీల బస్సులను నిలిపివేస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై కాలనీ అధ్యక్షుడు వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ప్రజావాణిలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వీస్ రోడ్డుపై వాహనాల నిలుపుదలతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

**తొలగించినా మళ్లీ రోడ్డుపైనే వాహనాలు**

అధికారులు అప్పుడప్పుడు లారీలను తొలగిస్తున్నా, తిరిగి అదే ప్రాంతంలో వాహనాలను నిలుపుతున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో లారీ కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని గుర్తుచేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వీస్ రోడ్డుపై అక్రమ పార్కింగ్‌ను అరికట్టి శాశ్వత పరిష్కారం చూపాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహన యజమానులు, షోరూమ్‌ల నిర్వాహకులు, కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకుంటే కాలనీవాసులతో కలిసి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. వినతిపత్రం ప్రతులను రామచంద్రాపురం తహశీల్దార్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ ఏసీపీలతోపాటు అమీన్‌పూర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు కూడా అందజేశారు.

# భక్తి భావం తో భవాని నవరాత్రులు

**పెద్ద శంకరం పేట, అక్టోబర్ 12, (సిరి న్యూస్):**



పెద్ద శంకరం పేట మండలం లో శరన్నవ రాత్రులు అత్యంత భక్తి భావం తో భవాని మాత నామస్మరణతో మారు మ్రోగుతున్నాయి. పల్లె లలో పండుగ వాతావరణం నెలకొన్నది. బతుకమ్మ, దసరా వేడుకలు నిర్వహణ కు కార్యకర్తలు భారీ సమీకరణలు రచిస్తున్నారు. నిత్య పూజలు , కుంకుమార్చనలు, అన్న ప్రసాద వితరణ లు, ఎక్కడ చూసినా ధార్మికత పరిఢ విల్లుతుంది. పెద్ద శంకరం పేట మండల కేంద్రం తో బాటు కొలపల్లి, వీరోజిపల్లి, ఉత్తులూర్, చీలపల్లి, కట్టెల వెంకటాపురం, బద్దారం , కమలాపురం, రామోజీపల్లి, జూకల్ , ముసాపేట, తదితర గ్రామాల్లో యువకుల భక్త భావం, గ్రామస్థుల ఐక్యత ఆధ్యాత్మిక సేవకు అద్దం పడుతుంది. శ్రీదేవి నవరాత్రులు మొదటి రోజు గణపతి పూజ, నవగ్రహారాధన,కలశ స్థాపన, అంకురార్పణ, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణ లో అమ్మ వారికి కుంకుమార్చనలు నిర్వహించారు. వీరోజి పల్లి లో నిర్వహిస్తున్న దుర్గా నవరాత్రులు , విశేష పూజలు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ వైదిక నిర్వహణ ఆహుతులను ఆకట్టుకుంటుంది.



# అసైన్డ్ భూమిపై నోటీసులిచ్చి చేతులు దులిపేశారా?




GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR, PATANCHERU MANDAL, SANGAREDDY DIST.

No.B/ Govt.land/1230/2026 Date: 18-09-2026

FORM-I

Notice under rule-3 the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Rules, 2007.

To,
Sri. Darga Krishna
S/o. Komaraiah,
R/o. Pati (V), Patancheru (M).

@@@

Whereas, you are found to have been assigned the land specified in the schedule below, situated at Pati Village, Patancheru Mandal, Sangareddy District, subject to the condition of non-alienation.

And whereas, it has come to the notice of this office, based on the report of the concerned GPO and the field verification, that the said assigned land in Sy.No.269/1 to an extent of Ac.2.00 Gts and Sy.No.241 to an extent of Ac.1.17 Gts has been transferred/leased by you in favour of S.S.R. Redimix Plant, and the said transferee is reported to be in possession/use of the subject land.

And whereas, the transfer of assigned land by way of lease is prohibition under sub-section (2) of Section 3 of the Telangana Assigned Lands (Prohibition of Transfers) Act, 1977, and any transfer or acquisition made in contravention thereof is liable to be treated in accordance with the provisions of the Act.

And whereas, under Section 4 of the Act, upon establishing the contravention, the assigned land is liable to be resumed and appropriate action may be taken in accordance with law.

You are therefore hereby called upon to submit your written explanation/show cause within fifteen (15) days from the date receipt of this notice, stating as to why the assignment made in your favour should not be cancelled and the subject land should not be resumed in accordance with the provisions of the Act. You may also produce, along with your explanation, any documentary evidence or other material on which you rely in support of your case.

THE SCHEDULE

| Village | Sy.No. | Extent (Acs.Gts) | Name of the transferee | Nature of Transfer & Date | Remarks |
|---|---|---|---|---|---|
| Pati | 269/9 | 2.00 | Sri. Darga Krishna S/o. Komaraiah | Lease | As per GPO report |
| Pati | 241 | 1.17 | Sri. Darga Krishna S/o. Komaraiah | Lease | As per GPO report |
| | Total | 3.17 | | | |

TAHSILDAR,
Patancheru Mandal,


స్థలం: పటాన్‌చెరు తేదీ: 12-10-2026

To:
గౌరవనీయులైన శ్రీయుత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO) గారు, సంగారెడ్డి డివిజన్, తెలంగాణ రాష్ట్రం.

**విషయం: పటాన్‌చెరు మండలం, పాటి గ్రామంలోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన SSR రెడీమిక్స్ ప్లాంట్‌పై తహశీల్దార్ నోటీసు జారీ చేసినప్పటికీ తదుపరి చర్యలు తీసుకోకపోవడం పై చర్యలు తీసుకోగలరని వినతి.**

అయ్యా,
పై విషయమునకు సంబంధించి తమరితో మనవి చేయునది ఏమనగా, గతంలో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, పటాన్‌చెరు మండలం, పాటి గ్రామంలోని సర్వే నంబర్ 269/1 లో 2.00 ఎకరాలు (మరియు సర్వే నంబర్ 241 లో 1.17 ఎకరాలు) గల ప్రభుత్వ అసైన్డ్ భూమిని శ్రీ దర్గా కృష్ణ (తండ్రి: కొమురయ్య) సాగు చేసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా SSR రెడీమిక్స్ ప్లాంట్‌కు లీజుకు ఇచ్చినట్లు స్పష్టమైంది.
ఈ విషయమై పటాన్‌చెరు తహశీల్దార్ గారు తేది 18-09-2026 న సదరు వ్యక్తికి Form-I Show Cause Notice (No. B/Govt.land/1230/2026) జారీ చేస్తూ, 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.
అయితే, నోటీసు జారీ చేసి నిర్దేశిత గడువు (15 రోజులు) ముగిసినప్పటికీ, తహశీల్దార్ గారి కార్యాలయం నుండి సదరు అక్రమ ప్లాంట్‌ను తొలగించడానికి గానీ, లేదా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి గానీ ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోలేదు. దీనివల్ల నిబంధనల ఉల్లంఘన కొనసాగుతూనే ఉంది.
కావున గౌరవనీయులైన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO) గారు ఈ విషయంలో జోక్యం చేసుకుని, సదరు అసైన్డ్ భూమి ఉల్లంఘనపై తక్షణమే తగిన చర్యలు తీసుకుని, అక్రమంగా నిర్వహిస్తున్న SSR రెడీమిక్స్ ప్లాంట్‌ను మూసివేసి, ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా కోరుచున్నాను.

ఇట్లు: తమవిధేయుడు,
(కె. వెంకట్ రమణ రెడ్డి)
ఫోన్ నంబర్: 7799232020

12 OCT 2026

**నకలు (Copy to):**
1. తహశీల్దార్ గారు, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా (తగు చర్యల నిమిత్తం).

**జతపరిచిన కాపీలు:**
1. తహశీల్దార్ గారికి ఇచ్చిన పూర్వ ఫిర్యాదు ప్రతి (తేదీ: 03-09-2026)
2. తహశీల్దార్ గారు జారీ చేసిన Show Cause Notice ప్రతి (తేదీ: 18-09-2026)
3. ఈ అక్రమ నిర్మాణం/వ్యవహారానికి సంబంధించిన న్యూస్ పేపర్ ఆర్టికల్స్ (పత్రికా కథనాల ప్రతులు)

- **ఎస్ఎస్ఆర్ రెడీమిక్స్ ప్లాంట్‌పై చర్యలేవీ?**
- **ఆర్డీవోకు ఫిర్యాదు**
- **గడువు ముగిసినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ**

**పటాన్‌చెరు, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

ప్రభుత్వ అసైన్డ్ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాటి గ్రామంలోని అసైన్డ్ భూమికి సంబంధించి తహశీల్దార్ షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, తదుపరి చర్యలు చేపట్టలేదని పేర్కొంటూ బాధితుడు కె. వెంకట్ రమణరెడ్డి సోమవారం సంగారెడ్డి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.

**రెండు సర్వే నంబర్లలో అసైన్డ్ భూమి**

వెంకట్ రమణరెడ్డి ఫిర్యాదు ప్రకారం.. పాటి గ్రామంలోని సర్వే నంబర్ 269/1లో రెండు ఎకరాలు, సర్వే నంబర్ 241లో 1.17 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని దర్గా కృష్ణ (కొమురయ్య కుమారుడు) సాగు చేసుకోకుండా ఎస్ఎస్ఆర్ రెడీమిక్స్ ప్లాంట్‌కు లీజుకు ఇచ్చినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు పటాన్‌చెరు తహశీల్దార్ 2026 సెప్టెంబర్ 18న ఫారమ్1 షోకాజ్ నోటీసు నంబర్ B/Govt. land/1230/2026జారీ చేసినట్లు పేర్కొన్నారు.

**గడువు ముగిసినా చర్యలేవీ?**

నోటీసులో పేర్కొన్న 15 రోజుల గడువు ముగిసినప్పటికీ, ప్లాంట్ తొలగింపు లేదా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునే దిశగా తదుపరి చర్యలు తీసుకోలేదని వెంకట్ రమణరెడ్డి తన ఫిర్యాదులో ఆరోపించారు. నోటీసులు జారీ చేయడానికే అధికారులు పరిమితమయ్యారని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై రెవెన్యూ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి**

ఈ వ్యవహారంలో ఆర్డీవో జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని వెంకట్ రమణరెడ్డి విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ నిర్వహణ జరుగుతున్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుని, ప్రభుత్వ అసైన్డ్ భూమిని పరిరక్షించాలని కోరారు. తన ఫిర్యాదుకు మద్దతుగా గతంలో సమర్పించిన ఫిర్యాదులు, తహశీల్దార్ జారీ చేసిన నోటీసుల ప్రతులను జతచేసినట్లు తెలిపారు.

# సత్యసాయి పల్లకీ సేవలో సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఎల్ఐజీ కాలనీలో నిర్వహించిన పల్లకీ సేవలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవ, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సింధు ఆదర్శ్‌రెడ్డి ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు!

- **విద్యుత్ కోతలు ఆగే వరకు బీఆర్ఎస్ పోరాటం**
- **తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి**



**జోగిపేట: అక్టోబర్ 12 (సిరి న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణలో రైతులు మళ్లీ విద్యుత్ కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించగా, రేవంత్ రెడ్డి పాలనలో వేళాపాళా లేని విద్యుత్ కోతలతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సాగు ఖర్చులు పెరిగిపోతున్న తరుణంలో కరెంట్ కోతల కారణంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలను నివారించి రైతులకు న్యాయం చేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని మఠం బిక్షపతి హెచ్చరించారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి



- **డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్.**

**మెదక్ అక్టోబర్,12(సిరి న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 83 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. భూభారతి 33, ఇందిరమ్మ ఇండ్లు 13, పెన్షన్లు 04, ఇతర 33 మొత్తం 83 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి



- **మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.**

ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు

తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా విచారణ పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతో పాటు సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

# గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్‌మెంట్ పై అంతస్తు నుంచి పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**



నానక్‌రామ్‌గూడలోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్‌మెంట్స్‌లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్ పై అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన వుప్పల భరత్ (29) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని స్టార్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనలో భవనం కింద పార్క్ చేసి ఉన్న హ్యుందాయ్ వెర్నా కారు వెనుక భాగం కూడా దెబ్బతిన్నట్లు సమాచారం. మృతుడి బంధువు వుప్పల కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. భరత్ ఏ పరిస్థితుల్లో పై అంతస్తు నుంచి కిందపడ్డాడు? ఘటనకు దారితీసిన కారణాలేమిటి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- **13,13,500రూ. 50 చెక్కులు అందజేత.**
- **ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.**

**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరిన్యూస్)**



సదాశివపేట మండలానికి చెందిన 28 మంది, సదాశివపేట పట్టణానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం 50 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అందజేశారు. ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం రూ.13,13,500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, చిల మల్లన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, మైనార్టీ అధ్యక్షుడు కామేల్, సర్పంచులు సొంత కిష్టయ్య, నాగరాజ్, నవీన్ కుమార్, ప్రమోద్, లక్ష్మయ్య, కౌన్సిలర్లు నజీర్, విజయ్, కలీం పటేల్, సంక్షే గౌడ్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, మానయ్య, కుందే నరాజు, సలావొద్దీన్, సిద్ధన్న, కరుణాకర్, దాసు, రాములు, మాజీ ఎంపీటీసీలు అశోక్, సుధాకర్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాండునాయక్‌తో పాటు నాయకులు యాదగౌడ్, శివకుమార్, డిదిగే నాగేష్, లతీఫ్, రాజశేఖర్ రెడ్డి, శివ, మానయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలకు నిధుల హామీ

- **కాకతీయ నగర్ పార్కు, మహిళా సమాఖ్య భవనం పరిశీలన**
- **తాజా మాజీ కార్పొరేటర్ వినతికి కమిషనర్ సానుకూల స్పందన**

**రామచంద్రాపురం, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

రామచంద్రపురం డివిజన్‌లోని కాలనీల సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎంసీ కమిషనర్ జి. సృజన హామీ ఇచ్చారు. తాజా మాజీ కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు సోమవారం రామచంద్రాపురం డివిజన్‌లోని కాకతీయ నగర్ కాలనీలో పర్యటించిన ఆమె, అభివృద్ధి పనులను పరిశీలించారు. హెచ్ఎండీఏ సుమారు రూ.3.5 కోట్లతో అభివృద్ధి చేసిన కాకతీయ నగర్ థీమ్ పార్కును సీఎంసీకి అప్పగించిన నేపథ్యంలో కమిషనర్ సందర్శించారు. గతంలో 'వన్ డే.. వన్ వార్డు' కార్యక్రమంలో స్థానిక మహిళల విజ్ఞప్తి మేరకు మంజూరైన కాకతీయ నగర్ మహిళా సమాఖ్య భవనాన్ని కూడా పరిశీలించారు. ఇటీవల జోనల్ కమిషనర్‌తో కలిసి డివిజన్‌లో పర్యటించిన సమయంలో స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని తాజా మాజీ కార్పొరేటర్ కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించారు. పదవిలో లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మాజీ కార్పొరేటర్ చొరవను అభినందిస్తూ, అవసరమైన నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు.



# పటిష్ట ప్రణాళికతో రీసర్వే నిర్వహించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.**

**మెదక్ అక్టోబర్,12(సిరి న్యూస్)**

పటిష్ట ప్రణాళికతో గ్రామాల్లో రీ సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ రెవెన్యూ,సర్వే అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్వే అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. రీ సర్వేలో సర్వే అధికారులు, రెవెన్యూ అధికారుల పాత్ర కీలకమన్నారు.గ్రామాల్లో రైతులకు రీసెర్వేపై అవగాహన కల్పించి, పలు




సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రీ సర్వే నిర్వహించిన గ్రామాల్లో 9(2) నోటీసులు అందిన వారి అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ ,సర్వే శాఖల సమన్వయంతో నిర్వహించాలన్నారు. పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్ళినప్పుడే ప్రజలు అడిగే సందేహాలను నివృత్తి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఏడి సర్వే కిషన్, రెవెన్యూ డిప్యూటీ తహసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాణి నగర్ కు మహర్దశ

- **కమిషనర్ సృజన చొరవతో మారనున్న పరిస్థితులు**
- **ఫలించిన కాలనీవాసుల వినతులు**

**అమీన్ పూర్ అక్టోబర్ 12 సిరి న్యూస్**



ఏళ్లుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపడంతోపాటు అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులను పూర్తి చేస్తామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ హామీ ఇచ్చారు. అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలోని 271వ డివిజన్ శ్రీ వాణి నగర్ కాలనీలో ఆమె పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. కాలనీవాసుల ఇబ్బందులను తెలుసుకుని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కొత్త లైన్ మంజూరు చేయడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

**సమస్యలను పరిష్కరించాలని వినతి**

కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రోడ్ల పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. సమస్యలను పరిశీలించిన కమిషనర్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కొత్త లైన్ మంజూరు చేశారు. పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కారమైతే కాలనీలో నివాసితులకు ఇబ్బందులు తగ్గుతాయని. ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం అభినందనీయమని పేర్కొన్నారు. మంజూరైన డ్రైనేజీ లైన్ పనులను త్వరగా ప్రారంభించి, రోడ్ల పనులను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారుపోతుల మహేష్‌గౌడ్, శ్రీ వాణి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు, ఉపాధ్యక్షుడు సుమన్, శ్రీనివాస్ గుప్తా, అనంత రెడ్డి, పార్థసారథి, శ్రీకాంత్, యూ.వి. రమణ, చరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- **-కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించిన కళాకారులు**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

మాదాపూర్‌లోని శిల్పారామంలో బతుకమ్మ పండుగ మూడో రోజు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పారామం మహిళా సిబ్బంది సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి సాయంత్రం సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంపీ థియేటర్‌లో తాల్ తరంగ్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే శ్రీమతి ఎన్ఎస్ఎల్ ప్రవీణ శిష్య బృందం ప్రదర్శించిన 'ఆద్య నవరూపిణి' నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి తొమ్మిది రూపాలను వివరిస్తూ సాగిన ఈ ప్రదర్శనలో అమృత, సంజన, శాన్వి, శ్రేష్ఠ, సుష్మ, కళ్యాణి, చక్రికా, తన్విక, సౌమ్య, గ్రీష్మ, మానస తదితర కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు. బతుకమ్మ సంబరాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు శిల్పారామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.





# రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో లాస్యకు రజత పతకం

- **అభినందించిన తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం**

**గజ్వేల్ అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో కొండపాక మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 11 నుంచి 13 వరకు హనుమకొండలోని కెమిస్ట్రీ భవన్‌లో జరుగుతున్న పోటీల్లో పాఠశాలకు చెందిన లాస్య 23 కిలోల వెయిట్ కేటగిరీలో రజత పతకం సాధించింది. అభిరామ్, అవంతిక ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు.

ఏడో తరగతి చదువుతున్న లాస్య, అవంతిక, తొమ్మిదో తరగతి విద్యార్థి అభిరామ్ పీఈటీ భరత్‌రెడ్డి పర్యవేక్షణలో జూడోలో శిక్షణ పొందుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధించడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ నాగార్జున సాగర్ పేర్కొన్నారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీ భరత్‌రెడ్డిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# కాంగ్రెస్ నాయకుల సమిష్టి కృషితో హౌసింగ్ బోర్డు నుంచి లైబ్రరీ రోడ్డు నిర్మాణం!

**మేడ్చల్ అక్టోబర్ 12 (సిరి న్యూస్ )**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకత్వం - చిర్రా రమేష్ గారి కృషికి ప్రజల హర్షం! మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నుంచి లైబ్రరీ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరమైన ఈ రహదారి నిర్మాణం కోసం కాంగ్రెస్ నాయకులు చేసిన కృషికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ప్రజా



అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మాజీ ఎమ్మెల్యే మల్లారెడ్డి సుధీర్ రెడ్డి గారు, జాతీయ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సక్కు ప్రభాకర్ గారు, మేడ్చల్ కాంగ్రెస్ నాయకులతో పాటు మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చిర్రా రమేష్ గారు ప్రత్యేక చొరవ చూపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు సమిష్టిగా కృషి చేయడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## అన్నదాతల కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కార్

- **విద్యుత్ కోతలు ఆగే వరకు బీఆర్ఎస్ పోరాటం**
- **తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి**

**జోగిపేట, అక్టోబర్ 12, (సిరి న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రం మళ్లీ చీకట్ల మయంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ, నిర్లక్ష్య పాలన వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని తెలంగాణ ట్రేడ్



ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు. ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్‌తో కాంతులీనిన పొలాలు.. నేడు రేవంత్ రెడ్డి పాలనలో గంట గంటకూ విధించే విద్యుత్ కోతలతో అంధకారంలోకి నెట్టబడ్డాయన్నారు. విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేసి అన్నదాతల కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కార్ తీరు పై ఆయన మండి పడ్డారు. ఎన్నికల సమయంలో రైతులను మభ్యపెట్టేందుకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చాక రైతన్నను పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు.ఒకవైపు ఎరువులు, విత్తనాలు, సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, మరోవైపు వేళాపాళా లేని విద్యుత్ కోతల వల్ల బోర్లలో నీళ్లు రాక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమయానికి నీరందక పంట దిగుబడులు తగ్గిపోతే అన్నదాతలు కోలుకోలేని దెబ్బ తింటారని హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల అసలు కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని, వెంటనే సరఫరా సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు ఆగి, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఊరుకునేది లేదని, ప్రజలను మమేకం చేస్తూ ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాటం సాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## సిఎంసి ప్రజావాణికి 54 ఫిర్యాదులు

- **సత్వర పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 12 (సిరి న్యూస్):**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 54 విజ్ఞప్తులు అందగా, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 40, ఇంజినీరింగ్‌కు 6, ఆస్తి పన్నుకు 2, విద్యుత్, పట్టణ జీవవైవిధ్యం, పట్టణ సామాజిక అభివృద్ధి విభాగాలకు ఒక్కొక్కటి, ఇతర విభాగాలకు సంబంధించినవి 3 ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కమిషనర్, ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అవి పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు సకాలంలో న్యాయం జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.



## ఆటోమొబైల్ క్రియేటర్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ పేజీ

- **17 వీడియోలు అనధికారికంగా అప్‌లోడ్**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 12(సిరి న్యూస్):**

సోషల్ మీడియా వేదికగా ఆటోమొబైల్ వీడియోలు రూపొందిస్తూ గుర్తింపు పొందుతున్న కౌశిక్ మారిడి పేరుతో గుర్తుతెలియని వ్యక్తి నకిలీ ఫేస్‌బుక్ పేజీని సృష్టించి అతని వీడియోలను అనుమతి లేకుండా అప్‌లోడ్ చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సెప్టెంబర్ 27న 'కౌశిక్ ఆటోమొబైల్' పేరుతో నకిలీ పేజీని ప్రారంభించిన వ్యక్తి, కౌశిక్ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల్లో ప్రచురించిన అసలు వీడియోలను డౌన్‌లోడ్ చేసి తిరిగి



అప్‌లోడ్ చేస్తున్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అక్టోబర్ 11 నాటికి మొత్తం 17 వీడియోలను నకిలీ పేజీలో పెట్టినట్లు తెలిపాడు. ఈ విషయంపై మెటా సంస్థకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పేజీ తొలగించకపోవడంతో తన బ్రాండ్ పేరుపై ప్రజల్లో గందరగోళం నెలకొందని, అధికారిక ఫేస్‌బుక్ పేజీ ప్రారంభించేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. తన అనుమతి లేకుండా నకిలీ పేజీ సృష్టించి, వ్యక్తిగత వీడియోలను వినియోగిస్తున్న గుర్తుతెలియని వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నకిలీ పేజీ సృష్టించిన వ్యక్తిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు.

## గ్రామంలోని ప్రతి వార్డులో గడ్డి మందు పిచికారీ

- **సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!**

**శివంపేట అక్టోబర్ 12(సిరి న్యూస్ )**

శివంపేట మండలంలోని ప్రధాన గ్రామ పంచాయతీ అయిన శివంపేటలో గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గ్రామంలోని ప్రతి వార్డులో గడ్డి మందు పిచికారీ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, వీధుల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా చూడడం, ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాలను అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు గ్రామపంచాయతీ తరఫున నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నెల రోజుల క్రితమే గ్రామంలోని ప్రతి వీధిలో దోమల నివారణ మందు పిచికారీ చేయించినట్లు గుర్తు చేశారు. దోమల బెడదను తగ్గించడంతో పాటు గ్రామ



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామంలోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులను చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే కేవలం గ్రామపంచాయతీ చర్యలే కాకుండా గ్రామస్తుల సహకారం కూడా ఎంతో అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తగిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. గ్రామంలోని వీధులు, ఖాళీ స్థలాలు, ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో శివంపేటను పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తిస్తూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ వద్ద చొరబాటు యత్నం.. మందుపాతర పేలుడులో నలుగురు మృతి?

- **పూంఛ్ ప్రాంతంలో ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం**
- **తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో చొరబాటు యత్నం**

**జమ్మూ, అక్టోబర్ 12:**

జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి చొరబాటు యత్నం జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో మందుపాతర పేలడంతో నలుగురు ఉగ్రవాదులు మరణించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అధికారిక వర్గాలు ధ్రువీకరించాల్సి ఉంది.

**తెల్లవారుజామున ఘటన?**

అందిన సమాచారం ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున సుమారు 4.30 గంటలకు పాకిస్థాన్ వైపు నుంచి కొందరు వ్యక్తులు నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో భారత సైన్యం ఏర్పాటు చేసిన చొరబాటు నిరోధక భద్రతా వ్యవస్థ పరిధిలోకి వారు వచ్చినట్లు ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. అక్కడ మందుపాతర పేలడంతో నలుగురు మరణించినట్లు సమాచారం.

**హాజీరా సెక్టార్‌లో ఘటన?**

ఈ ఘటన పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లోని హాజీరా సెక్టార్ పరిధిలో ఉన్న బదర్‌పూర్ ప్రాంతంలో జరిగినట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. ఆ ప్రాంతంలో పాకిస్థాన్ సైన్యానికి చెందిన 66 ఫ్రంటియర్ ఫోర్స్ మోహరించి ఉన్నట్లు కూడా సమాచారం వెలువడింది. అయితే, ఘటన జరిగిన ప్రదేశం, మృతుల వివరాలు, చొరబాటు యత్నానికి సంబంధించిన అంశాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## ఈశ్వర మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు



- **మాజీ కౌన్సిలర్ మాణిక్ రావు రాజేశ్వరి.**

**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరి న్యూస్)**

సదాశివపేటలోని ఈశ్వర్ మార్కండేయ మందిరంలో మాజీ కౌన్సిలర్ మాణిక్ రావు రాజేశ్వరి దంపతులు నవరాత్రుల లో భాగంగా అమ్మవారికి అభిషేకము, పూజలు నిర్వహించిన అనంతరం హారతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్ రావు మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని



కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకన్న, మహేష్, విజయ్ కుమార్, సంకూరి శివకుమార్, ఆలయ పూజారి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యక పరమేశ్వర మందిరంలో గాయత్రి దేవిగా అమ్మవారు

**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరిన్యూస్)**

సదాశివపేటలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం నాడు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఆలయంలో కుంకుమార్చన, లలిత సహస్రనామములు, మధ్యాహ్నం హారతి, పాల్గొన్న భక్తులందరికీ మహా ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.





## తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

- **అసత్య ఆరోపణలు చేయవద్దు తప్పుడు ఆరోపణలు చేస్తే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తాం వరిగుంతం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్**

**కొల్చారం అక్టోబర్ 12 (సిరి న్యూస్)**

కొల్చారం మండల పరిధిలోని* వరిగుంతం గ్రామపంచాయతీ పాలక వర్గముపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కొందరు మీడియా మిత్రులు కావాలని దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆ గ్రామ సర్పంచ్ యోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశం అన్నారు వరిగుంతం సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు ఎలాంటి అవకతవకలు జరగా లేవని జరగకపోయినా క్రమ గ్రామానికి చెందిన ఓ విలేఖరి గ్రామపంచాయతీ నిధుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ తోటి విలేకరులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని అసత్య ఆరోపణలు చేస్తే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసామని హెచ్చరించారు గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్ సంయుక్తంగా గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నామని కావాలని దురుద్దేశంతో తమ గ్రామానికి చెందిన ఒక రిపోర్టర్ మిగతా విలేకరులకు తప్పుడు మాటలు చెప్పి తమ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఇట్టి వారిపై జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేసినట్లు ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తే సహించేది లేదని హెచ్చరించారు

## ఎంపీ రఘునందన్ రావు నిధులతో గ్రామాలకు మహర్దశ

- **బిజెపి మండలాధ్యక్షుడు కర్ణం ఆదిత్య.**

**సదాశివపేట. అక్టోబర్ 12. (సిరిన్యూస్)**

సదాశివపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కృషి తో వచ్చిన ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సి సిరోడ్ల నిర్మాణ భూమి పూజకు హాజరు కావాలని బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య తెలిపారు. ఈ సందర్భంగా కర్ణం ఆదిత్య మాట్లాడుతూ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గ్రామాలకు అనేక నిధులు తీసుకోవస్తూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడని, దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని నిరూపిస్తున్నాడన్నారు. ఈ కా




ర్యక్రమానికి జిల్లా నాయకులు మండల పదాధికారులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి



- పులిమామిడి రాజు

సదాశివపేట. అక్టోబర్ 12. (సిరిన్యూస్)

సంగారెడ్డిపట్టణంలోని సన్‌రైస్ హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన దావత్ రెస్టారెంట్ రెండో బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై, రెస్టారెంట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దావత్ రెస్టారెంట్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు వడ్ల బింబాధర్ చారి, రమేష్, సంగమేశ్వర్లను పులిమామిడి రాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన బ్రాంచ్‌ను ప్రారంభించి వ్యాపార రంగంలో మరో ముందడుగు వేసిన యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ, దావత్ రెస్టారెంట్ యాజమాన్యం తొలుత సదాశివపేటలో మొదటి బ్రాంచ్‌ను ఏర్పాటు చేసి, ప్రస్తుతం సంగారెడ్డిలో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో క్రమంగా అభివృద్ధి సాధిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల ఆదరాభిమానాలను పొందాలని ఆకాంక్షించారు. దావత్ రెస్టారెంట్ మరింత అభివృద్ధి చెంది, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్‌లను ఏర్పాటు చేసి విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకున్నారు. సంగారెడ్డి ప్రజలు ఫ్యామిలీతో విచ్చేసి భోజనం చేసేందుకుకు గాను వీలుగా ప్రతేక సెక్షన్లను, బర్త్ డే సెలబ్రేషన్స్ చేసుకునేందుకు వీలుగా చక్కటిహాల్ ను ఏర్పాటు చేసిన దావత్ రెస్టారెంట్ యాజమాన్యాన్ని పులిమామిడి రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాధర్ చారి, మిద్దెల పాండు, బాలు, బన్నీ, ముదిరాజ్ సంఘం నాయకులు తిర్మల్, రమేష్, పవన్, సోమశంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్, పీఎంఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొట్టిముక్కల శివాలయంలో ఘనంగా అన్నదానం



పెద్ద శంకరంపేట, అక్టోబర్ 12 (సిరి న్యూస్):

పెద్ద శంకరంపేట మండలం లోని గొట్టిముక్కల గ్రామంలో శివాలయంలో ఇలిటం వారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పుణ్య కార్యంలో గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివయ్యను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వేద మంత్రోచ్చారణలు, స్వామివారి పూజలు, భక్తుల నామస్మరణతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని, గ్రామంలో శాంతి, సమృద్ధి, ఆరోగ్యం నెలకొనాలని ప్రార్థించారు. అన్నదానం మానవ సేవే మాధవ సేవ అనే ధర్మాన్ని ఆచరణలో పాటించడమేనని గ్రామస్తులు అభిప్రాయ పడ్డారు. దైవ సన్నిధిలో భక్తుల ఆకలిని తీర్చడం ద్వారా ఇలిటం వారు ప్రదర్శించిన సేవా భావాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇటువంటి పుణ్యకార్యాలు అందరికీ ఆదర్శనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు, సహాయం అందించిన గ్రామస్తులు, యువకులు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయంలో ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులు తెలిపారు.

# ఓఎల్ఎక్స్ మోసాల కేసులో ఐటీ ఉద్యోగి అరెస్ట్



- తెలంగాణలో 17 కేసులతో సంబంధం, రూ.12.80 లక్షల మేర మోసం

శేరిలింగంపల్లి,అక్టోబర్ 12 (సిరి న్యూస్)

: ఓఎల్ఎక్స్‌లో ఖరీదైన మొబైల్ ఫోన్ల విక్రయం పేరుతో మోసాలకు పాల్పడుతున్న హనుమకొండకు చెందిన బత్తుల శ్రీరామ్ (31)ను రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు. ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్న నిందితుడు ఐఫోన్, శాంసంగ్ వంటి ఖరీదైన ఫోన్ల ఫొటోలను ఓఎల్ఎక్స్‌లో పెట్టి, కొనుగోలుదారుల నుంచి డబ్బులు తీసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసేవాడు. ఇతరుల బ్యాంకు ఖాతాలు, యూపీఐ ఐడీల ద్వారా డబ్బులు వసూలు చేసి ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రాథమిక విచారణలో తెలంగాణవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 17 కేసులతో నిందితుడికి సంబంధం ఉన్నట్లు, సుమారు రూ.12.80 లక్షల మేర మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. కూకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో, మాదాపూర్ ఏసీపీ సీహెచ్. శ్రీధర్ మార్గదర్శకత్వంలో రాయదుర్గం పోలీసులు కేసును ఛేదించారు. ఆన్‌లైన్ కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# రైతుల విద్యుత్ కష్టాలకు చైర్‌పర్సన్ చొరవతో పరిష్కారం!





- గజవాడ లావణ్య నాగరాజు గుప్త విజ్ఞప్తితో
- 24 గంటల్లో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు...
- రైతుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన చైర్‌పర్సన్..
- సమస్య పరిష్కారంతో రైతుల్లో హర్షం

రామాయంపేట, అక్టోబర్ 12 (సిరి న్యూస్)

రైతుల సమస్యల పరిష్కారానికి రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త చేసిన చొరవ ఫలించింది. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొయ్యగుట్ట ప్రాంతంలో గత ఆరు నెలలుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఆమె కృషితో ఊరట లభించింది. విద్యుత్ సరఫరా సమస్య కారణంగా పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త రైతుల ఇబ్బందులను ఎమ్మెల్యే రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. చైర్‌పర్సన్ విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ రావు కేవలం 24 గంటల్లోనే 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో కొయ్యగుట్ట రైతుల చిరకాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. పంటలకు విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల సమస్యను గుర్తించి, సంబంధిత ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం లభించేలా చొరవ చూపిన చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను సకాలంలో పరిష్కరించేందుకు సహకరించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. గత ఆరు నెలలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యకు ఒక్కరోజులో పరిష్కారం లభించడంతో కొయ్యగుట్ట రైతుల్లో హర్షం వ్యక్తమైంది. రైతుల సమస్యల పరిష్కారంలో చైర్‌పర్సన్ చొరవపై స్థానిక రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...





- రైతన్నకు కరెంటు ఇవ్వని కాంగ్రెస్ పాలన...
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!
- మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో!!

శివంపేట్ అక్టోబర్ 12(సిరి న్యూస్ )

రైతులకు వ్యవసాయ అవసరాల కోసం నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు శివంపేట మండలంలోని చెంది సబ్‌స్టేషన్ వద్ద సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై రైతులకు మద్దతు తెలిపారు. విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "వద్దురా నాయనా.. రైతన్నకు కరెంటు ఇవ్వని ఈ కాంగ్రెస్ పాలన మనకు వద్దు" అని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు విద్యుత్ ఎంతో కీలకమని, సాగు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వ్యవసాయానికి విద్యుత్ అందుబాటులో ఉండటం వల్లే రైతులు తమ పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించగలుగుతారని, విద్యుత్ కోతలు సాగు పనులపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, ఈ విషయంలో సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడటమే కాకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, పంటల సాగుకు విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండటం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు జరుగుతున్న సమయంలో విద్యుత్ కోతలు ఎదురైతే రైతులు తమ పనులను ప్రణాళిక ప్రకారం కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. పంటలకు నీరు అందించే విషయంలో విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల వ్యవసాయ విద్యుత్ సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు తమ పంటల సాగు కోసం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ శ్రమిస్తున్నారని, వారి శ్రమకు తగిన ఫలితం దక్కాలంటే వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుబాటులో ఉండాలని నాయకులు పేర్కొన్నారు. చెంది సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ విద్యుత్ సరఫరా అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు, ఇతర సౌకర్యాలు సమయానికి అందాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, వారి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, సరఫరాకు సంబంధించిన సమస్యలపై తక్షణమే స్పందించాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రతి ప్రభుత్వానికి ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. రైతులు పంటలు పండిస్తేనే ప్రజలకు ఆహారం అందుతుందని, వ్యవసాయ రంగం బలోపేతం కావడం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, వారి కష్టాలను మరింత పెంచే పరిస్థితులు రాకుండా చూడాలని సూచించారు. విద్యుత్ సరఫరా విషయంలో రైతులకు స్పష్టత కల్పించాలని, వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, రైతుల హక్కులు, సంక్షేమం కోసం తమ పార్టీ నాయకులు ప్రజల మధ్య ఉంటూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని ఆమె తెలిపారు. శివంపేట మండలంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమం ద్వారా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయడమే లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. రైతులకు నిరంతర విద్యుత్ అందించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొని తమ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని, వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు విద్యుత్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరాలో అంతరాయాలు లేకుండా పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యుత్ కోతల సమస్యను తేలికగా తీసుకోకుండా, రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని అధికారులు పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజా రమణగౌడ్, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగయ్యపల్లి గోపి, కృష్ణారావు , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి నిర్దేశకులు

- నాగార్జున సాగర్ లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సెమినార్
- మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ జర్నలిస్ట్ లకు ఒక రోజు శిక్షణ
- ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

నిడమనూరు,అక్టోబర్12, సిరి న్యూస్:




జర్నలిస్ట్ లు సమాజ నిర్దేశకులు అని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ లో సోమవారం మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ లకు సంబంధించిన జర్నలిస్ట్ లకు సెమినార్ లో ఆయన మాట్లాడారు. జర్నలిస్ట్‌లు నేడు ఎన్నో విధాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టు లు వృత్తి పరమైన ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వార్తల పట్ల నిబద్ధత, ఖచ్చితత్వం ఉన్నప్పుడు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. జర్నలిస్ట్ లకు, వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఉన్న తేడాలను వివరించారు. ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా వార్తలు రాసే జర్నలిస్టులకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అన్నారు. ప్రజల సమస్యలె ప్రధానంగా రాసే వారికి ఇబ్బందులు వచ్చిన సంబధిత సంస్థలు, జర్నలిస్ట్ సంఘాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. సమాజ గౌరవాన్ని నిలబెట్టిన వారికి సమాజం ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి నీ స్థానిక టీ యు డబ్ల్యు జే ( ఐజేయూ) నల్లగొండ జిల్లా నాయకులు గార్లపాటి కృష్ణారెడ్డి, పులిమామిడి మహేందర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు శాలువ కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో టీయూ డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.